

అనకాపల్లిలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడుతున్న సిబ్బంది



అనకాపల్లిలో విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు తాతయ్యబాబు, బుద్ద నాగజగదీశ్ తదితరులు

కూటమి క్లీన్ స్వీప్



విజయనగరం జిల్లా పోలిపల్లి సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పాల్గొన్నప్పటి చిత్రం

జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలూ కైవసం



- నాలుగు స్థానాల్లో టీడీపీ, రెండు సెగ్మెంట్లలో జనసేన అభ్యర్థుల ఘన విజయం
- బొక్కబోర్లాపడిన వైసీపీ

(అనకాపల్లి - ఆంధ్రజ్యోతి)




అనకాపల్లి జిల్లాలో కూటమి దుమ్ము రేపింది. మొత్తం క్లీన్ స్వీప్ చేసేసింది. అనకాపల్లి జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలు ఉండగా నాలుగింటిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, రెండింటిలో జనసేన నాయకులు పోటీ చేశారు. అన్నిచోట్ల వారే మంచి మెజారిటీతో విజయం సాధించారు. అధికార పార్టీ వైసీపీ బొక్క బోర్లా పడింది.

అనకాపల్లి అసెంబ్లీ స్థానానికి సీనియర్ నాయకులు కొణతాల రామకృష్ణ జనసేన నుంచి బరిలో నిలవగా వైసీపీ నుంచి మలసాల భరత్‌కుమార్, కాంగ్రెస్ నుంచి ఐఆర్ గంగాధర్ ప్రధాన అభ్యర్థులుగా పోటీ చేశారు. ఇక్కడ మొత్తం 1,70,582 .ఓట్లు పోలవ్వగా అందులో కొణతాల రామకృష్ణకు 1,15,126 ఓట్లు లభించాయి. వైసీపీకి 49,362 రాగా, కొణతాల రామకృష్ణ 65,764 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి గంగాధర్‌కు కేవలం 1,835 ఓట్లు మాత్రమే లభించాయి. ఇక్కడ విచిత్రం ఏమిటంటే వైసీపీ అభ్యర్థికి లభించిన ఓట్ల కంటే కొణతాలకు ఎక్కువ మెజారిటీ వచ్చింది.

- ఎలమంచిలి నియోజకవర్గంలో జనసేన నుంచి సుందరపు విజయకుమార్, వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కన్నబాబురాజు, కాంగ్రెస్ నుంచి ఏఆర్ నరసింగరావులు పోటీ చేశారు. ఇక్కడ మొత్తం పోలైన ఓట్లు 1,77,376 కాగా సుందరపు విజయకుమార్‌కు 1,09,443 ఓట్లు లభించగా, కన్నబాబురాజుకు 60,487 ఓట్లు వచ్చాయి. విజయకుమార్ 48,956 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థికి 1,800 ఓట్లు లభించాయి. సుందరపు విజయకుమార్ గతంలోను జనసేన తరఫున పోటీ చేసి 19 వేల పైచిలుకు ఓట్లను సాధించారు. ఇప్పుడు కూటమి అభ్యర్థిగా బరిలో నిలవడంతో టీడీపీ, బీజేపీ ఓట్లు కలిసి లక్షకు పైగా సాధించారు.
- చోడవరం నియోజకవర్గంలో వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ధర్మశ్రీ, టీడీపీ తరఫున మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, కాంగ్రెస్ నుంచి జె.శ్రీనివాసరావు ప్రధాన అభ్యర్థులుగా నిలిచారు. ఇక్కడ 1,84,026 ఓట్లు పోలవ్వగా...కేఎస్ఎన్ఎస్ రాజు 1,09,651 ఓట్లు సాధించి, సమీప అభ్యర్థి ధర్మశ్రీపై 42,189 ఓట్ల మెజారిటీ సాధించారు. ధర్మశ్రీకి 67,462 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్‌కు 2,527 ఓట్లు లభించాయి.
- మాడుగుల నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా ఆఖరి నిమిషంలో ఖరారైన బండారు సత్యనారాయణమూర్తి 28,026 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ వైసీపీ నుంచి మంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనురాధ పోటీ చేయగా, కాంగ్రెస్ నుంచి బి.శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. మొత్తం 1,62,580 ఓట్లు పోలవ్వగా, బండారుకు 91,869 ఓట్లు, అనురాధకు 63,843 ఓట్లు, శ్రీనివాసరావుకు 1,760 ఓట్లు లభించాయి.
- పాయకరావుపేట నుంచి టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత రెండోసారి ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థిపై ఆమె 43,727 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇక్కడ 2,06,626 ఓట్లు పోలవ్వగా...అనితకు 1,20,042 ఓట్లు లభించగా, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు 76,315, కాంగ్రెస్ అభ్యర్థి బోని తాతారావుకు 2,087 ఓట్లు దక్కాయి.
- నర్సీపట్నం నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేశ్‌పై 24,676 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఇక్కడ 1,79,852 ఓట్లు పోలవ్వగా...అయ్యన్నకు 99,849 ఓట్లు లభించగా, ఉమాశంకర్‌గణేశ్‌కు 75,173 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి బి.నాగరాజుకు 1,226 ఓట్లు వచ్చాయి.
- పెందుర్తి నియోజకవర్గం (ఈ నియోజకవర్గంలో పెందుర్తి విశాఖ జిల్లాలో ఉండగా, పరవాడ, సబ్బవరం మండలాలు అనకాపల్లి జిల్లాలో ఉన్నాయి) నుంచి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు 77,188 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 2,28,938 ఓట్లు పోలవ్వగా...పంచకర్లకు 1,41,859 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి అయిన సిటింగ్ ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు 64,671 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పిరిడి భగత్‌కు 3,960 ఓట్లు లభించాయి. ఇక్కడ వైసీపీ అభ్యర్థికి వచ్చిన ఓట్ల కంటే జనసేనకు వచ్చిన మెజారిటీయే అధికంగా ఉండడం విశేషం.

అనకాపల్లి	నర్సీపట్నం	మాడుగుల
		
కొణతాల రామకృష్ణ	అయ్యన్నపాత్రుడు	బండారు సత్యనారాయణ
మెజారిటీ: 65,764	మెజారిటీ: 24,676	మెజారిటీ: 28,026

పాయకరావుపేట	చోడవరం	ఎలమంచిలి	పెందుర్తి	పాడేరు	అరకులోయ
					
వంగలపూడి అనిత	కేఎస్ఎన్ఎస్ రాజు	సుందరపు విజయ్‌కుమార్	పంచకర్ల రమేశ్‌బాబు	విశ్వేశ్వరరాజు	రేగం మత్స్యలింగం
మెజారిటీ: 43,727	మెజారిటీ: 42,189	మెజారిటీ: 48,956	మెజారిటీ: 77,188	మెజారిటీ: 19,865	మెజారిటీ: 31,877

భీమిలి	గాజువాక	విశాఖ తూర్పు	విశాఖ పశ్చిమ	విశాఖ ఉత్తరం	విశాఖ దక్షిణ
					
గంటా శ్రీనివాసరావు	పల్లా శ్రీనివాసరావు	వెలగపూడి రామకృష్ణబాబు	గణబాబు	పి.విష్ణుకుమార్ రాజు	వంశీకృష్ణ శ్రీనివాస్
మెజారిటీ: 92,401	మెజారిటీ: 95,235	మెజారిటీ: 70,877	మెజారిటీ: 35,184	మెజారిటీ: 47,534	మెజారిటీ: 64,594

సజావుగా ఓట్ల లెక్కింపు



కౌంటింగ్ కేంద్రంలో సిబ్బంది

అనకాపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం ప్రశాంతంగా సాగింది. జిల్లా ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఓట్ల లెక్కింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. లెక్కింపు కేంద్రానికి వచ్చే వారిని తనిఖీ చేసి పోలీసులు పంపించారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. ఫలితాలు కూటమికి అనుకూలంగా వస్తుండడంతో వైసీపీ ఎలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబురాజు, వైసీపీ అనకాపల్లి అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ కౌంటింగ్ కేంద్రం నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. కాగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ కౌంటింగ్‌ను పర్యవేక్షించారు. బుధవారం కూడా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ కొనసాగనుంది. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి నిఘా కొనసాగించనున్నారు. లెక్కింపు ఏర్పాట్లు, బందోబస్తును విశాఖపట్నం గ్రేహౌండ్స్ డీజీపీ ఆర్‌కే మీనా పరిశీలించారు. ఆయనతో పాటు జనరల్ అబ్జర్వర్ రాకేశ్‌కుమార్, అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న సీఎం రమేశ్

సీఎం రమేశ్ ఘన విజయం

వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుపై 2,96,530 ఓట్ల మెజారిటీతో గెలుపు

అనకాపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుపై 2,96,530 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 13,25,332 ఓట్లు పోలవ్వగా సీఎం రమేశ్‌కు 7,62,069 ఓట్లు వచ్చాయి. బూడి ముత్యాలనాయుడుకి 4,65,539 ఓట్లు వచ్చాయి. దీంతో సీఎం రమేశ్ 2,96,530 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో లెక్కింపు ఆరంభం నుంచి తుది రౌండ్ వరకు అదే ఆధిక్యత రమేశ్ కనబరిచారు. పోస్టల్ బ్యాలెట్‌లోనూ మెజారిటీ ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి వేగి వెంకటేష్‌కు 25,651 ఓట్లు వచ్చాయి.



సంబరాలు జరుపుకుంటున్న కూటమి శ్రేణులు

అయ్యన్న అదరహో

నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఏడో సారి విజయం

1983 నుంచి 2024 వరకు పది సార్లు ఎమ్మెల్యేగా పోటీ

- 1996లో అనకాపల్లి ఎంపీగా విజయం
- ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌ల్లో ఐదుసార్లు మంత్రి పదవులు



నర్సీపట్నం, జూన్ 4: టీడీపీ సీనియర్ నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏడోసారి ఎమ్మెల్యేగా ఘన విజయాన్ని అందుకున్నారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గం నుంచి పదో సారి ఎమ్మెల్యేగా ఆయన పోటీ చేశారు. మంగళవారం ఎన్నికల కమిషన్‌ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా సమీప వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేశ్‌పై 25 వేలకు పైగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. 1994 అసెంబ్లీ ఎన్నికల్లో 21,179, అలాగే 2004లో 23,930 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో అంతకు మించి మెజారిటీ సాధించడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆయనపై 17 క్రిమినల్ కేసులు పెట్టినప్పటికీ ఎక్కడా వెనకడుగు వేయకుండా పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పోరాటం చేస్తూ వచ్చారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారబడుతూ పార్టీలో జోష్ నింపారు.

1983లో అయ్యన్న రాజకీయ ప్రస్థానం ఆరంభం

1983లో ఎన్టీ రామారావు సమక్షంలో అయ్యన్నపాత్రుడు టీడీపీలో చేరారు. అప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి నర్సీపట్నం ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. తరువాత 1985, 1994, 1999, 2004, 2014 సంవత్సరాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలను అందుకున్నారు. 1996లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌ల్లో ఐదు సార్లు మంత్రిగా పని చేశారు. 1985-87లో సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా, 1994-96లో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా, 1999 నుంచి 2004 వరకు అటవీశాఖ మంత్రిగా, 2014-17 వరకు పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగా, 2017- 19 వరకు ఆర్ అండ్ బీ శాఖా మంత్రిగా పని చేశారు.

ఏడు విజయాలు, మూడు అపజయాలు

1983, 1985, 1994, 1999, 2004, 2014, 2024 సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1989, 2009, 2019 ఎన్నికల్లో అపజయం పొందారు.

విశాఖ జిల్లాలోనూ కూటమి జోరు

- జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలూ కైవసం
- నాలుగు సెగ్మెంట్లలో టీడీపీ, రెండుచోట్ల జనసేన, ఒకచోట బీజేపీ అభ్యర్థుల ఘన విజయం

- 5లో

వైసీపీ సిట్టింగ్‌లకు పరాజయం

ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేల్లో ఒక్కరూ గెలవలేదు

విశాఖపట్నం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి విశాఖ పట్నం జిల్లాలో ఈసారి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలందరూ ఘోర పరాజయం పాలయ్యారు. మొత్తం 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పదమూడుచోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించగా, అరకు, పాడేరుల్లో మాత్రం వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ముగ్గురూ మరోసారి విజయ శిఖరాలను చేరుకున్నారు. వీరిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమిలిలో వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుపై భారీ మెజారిటీతో గెలుపొందారు. తూర్పు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై విజయం సాధించగా, గాజువాక నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్...టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు చేతిలో

... మిగతా 6వ పేజీలో



అదీప్‌రాజ్



కంబాల జోగులు



కరణం ధర్మశ్రీ



పెట్ల ఉమాశంకర్ గణేశ్



కన్నబాబురాజు

ఎస్‌బీఐ ఏటీఎంలో భారీ చోరీ

- గ్యాస్ కట్టర్‌తో మిషన్ ధ్వంసం
- రూ.15,77,300 నగదు అపహరణ
- దేశపాత్రునిపాలెంలో ఘటన

- 2లో



పోలింగ్ కేంద్రంలోకి వెళుతున్న గ్రేహౌండ్స్ అదనపు డీజీ రాజీవ్‌కుమార్ మీనా

ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు

» పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ కేవీ.మురళీకృష్ణ

అనకాపల్లి రూరల్, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల ఓటర్ల లెక్కింపు మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. శంకరంలో ఉన్న ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ ప్రాంగణంలో చేపట్టిన ఓట్ల లెక్కింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. లెక్కింపు కేంద్రానికి వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలీసులు లోపలకు పంపించారు. దీంతో ప్రభుత్వ యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. జిల్లా కంట్రోల్ రూమ్ నుంచి శాంతిభద్రతలను ఎస్పీ కేవీ. మురళీకృష్ణ నిరంతరం పర్యవేక్షించారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు. బుధవారం కూడా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు. అలాగే పోలీసు పికెట్ ఏర్పాటు చేసి పెట్రోలింగ్ కొనసాగిస్తున్నారు. ప్రజలు గుమికూడకుండా పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. లెక్కింపు, బందోబస్తును గ్రేహౌండ్స్ అదనపు డీజీ (ఆపరేషన్స్) రాజీవ్‌కుమార్ మీనా పరిశీలించారు. ఆయన పాటు జనరల్ అబ్జర్వర్ రాఖేష్‌కుమార్, ఏఎస్పీ విజయ్‌భాస్కర్ తదితరులున్నారు.

ఎస్‌బీఐ ఏటీఎంలో భారీ చోరీ

» గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం మిషన్ ధ్వంసం

» రూ. 15.77 లక్షలు అపహరణ

» దేశపాత్రునిపాలెంలో ఘటన



ధ్వంసమైన ఏటీఎం మిషన్

పరవాడ, జూన్ 4 : జీవీఎంసీ 79వ వార్డు పరిధిలోని దేశపాత్రునిపాలెంలో సోమవారం అర్ధరాత్రి ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో భారీ చోరీ జరిగింది. దుండగల ఏటీఎం మిషన్‌ను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి అందులో భద్రపరిచిన రూ. 15లక్షల 77వేల 300 నగదును ఎత్తుకెళ్లిపోయారు. ఈ సంఘటనకు సంబంధించి పరవాడ సీఐ ఎస్. బాల సూర్యారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎలమంచిలి-గాజువాక ప్రధాన రహదారికి ఆనుకుని దేశపాత్రునిపాలెంలో ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో దుండగలు చొరబడ్డారు. పథకం ప్రకారం ముందుగా ఏటీఎం కేంద్రంలో గల సీసీ కెమెరాల వైర్లను కట్ చేశారు. అనంతరం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు. గ్యాస్ కట్టర్ సహాయంతో ఏటీఎం మిషన్‌ను ధ్వంసం చేశారు. అందులో భద్రపరిచిన రూ. 15 లక్షల 77వేల 300 నగదుతో ఉడాయించారు. దొంగతనం చేసే క్రమంలో గ్యాస్ కట్టర్ ఉపయోగించడం వల్ల నిప్పురవ్వలు ఎగిసిపడటంతో కేంద్రంలో ఉన్న ఏసీ కూడా పూర్తిగా కాలిపోయింది. ఈ చోరీలో నలుగురు నుంచి ఐదుగురు పాల్గొని ఉండొచ్చనని పోలీసులు భావిస్తున్నారు. ప్లాన్ ప్రకారమే దొంగతనం జరిగినట్టు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ప్రధాన రహదారికి ఆనుకుని భారీ దొంగతనం జరిగినప్పటికీ స్థానికులు ఎవరూ గుర్తించకపోవడం గమనార్హం. మంగళవారం ఉదయం పది గంటల వరకు ఏటీఎంలో చోరీ జరిగినట్టు బయట ప్రపంచానికి తెలియరాలేదు. ఈ విషయం తెలుసుకున్న పరవాడ డీఎస్పీ కేవీ సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏటీఎం కేంద్రం అంతటిని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వివరాలు సేకరించారు. దొంగతనం అనంతరం దుండగలు గాజువాక వైపు వెళ్లారా? లేకుంటే పరవాడ వైపు వెళ్లారా అన్నది సమీపంలో దుకాణాల వద్ద గల సీసీ ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. దొంగతనం జరిగిన ఏటీఎం కేంద్రంలో దొంగలు ఎలాంటి ఆనవాళ్లను విడిచిపెట్టలేదు. బాగా ఆరితేరిన వారే ఈ సంఘటనకు పాల్పడి ఉండొచ్చనని అనుమానిస్తున్నారు. ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రం నిర్వహణ ఉద్యోగి పాలకుర్తి శ్రీనివాస అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ బాల సూర్యారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింగబిల్లిలో ఏటీఎం చోరీకి విఫలయత్నం

కశింకోట, జూన్ 4 : మండలంలోని నర్సింగబిల్లి ఎస్‌బీఐ ఏటీఎంలో నగదు చోరీకి గుర్తు తెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి విఫలయత్నం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలివి. కారులో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వచ్చి ఏటీఎంలో ఉన్న డబ్బులు అపహరించేందుకు ప్రయత్నించగా.. అదే సమయంలో వెనుక నుంచి టీ టైం నడుపుతున్న వ్యక్తి రావడంతో ఆ దుండగులు అక్కడి నుంచి పారిపోయారని తెలిపారు. దుండగులు ఎలమంచిలి వైపు అతివేగంగా కారులో పరారైనట్టు తెలిసింది.

టీడీపీ నేతలపై వైసీపీ మూక దాడి

» పలువురికి గాయాలు.. » పోలీసుల అదుపులో నిందితులు



గాయపడ్డ భానుశ్రీ



డీఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న భానుశ్రీ

గొలుగొండ, జూన్ 4 : టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు కర్రలతో దాడి చేయడంతో వారు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలివి. గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో గల టీడీపీ నాయకులు కామిరెడ్డి గోవింద్, మహిళా కార్యకర్తలు మెండెం భానుశ్రీ, జి.దుర్గా, సీహెచ్.జాన్‌తోపాటు పలువురు నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడు విజయం సాధించారని తెలుసుకుని అతని ఇంటికి వెళ్లేందుకు బయలుదేరారు. ఇంతలో చీడిగుమ్మలలో కొంతమంది వైసీపీ కార్యకర్తలు కర్రలతో ఈ టీడీపీ వర్గీయులపై దాడులకు దిగారు. దీంతో టీడీపీ నాయకుడు కామిరెడ్డి గోవింద్ కాలికు, మొండెం భానుశ్రీకి చేతిపై, కామిరెడ్డి గణేష్‌కు తలపై గాయాలయ్యాయి. మరో ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో దాడులకు దిగిన వైసీపీ కార్యకర్తలపై చర్యలు చేపట్టాలని రోడ్డుపై టీడీపీ వర్గీయులు భైఠాయించారు. సమాచారం తెలుసుకున్న నర్సీపట్నం డీఎస్పీ మోహన్, సీఐ హరి, గొలుగొండ ఎస్ఐ కృష్ణారావుతో పాటు ప్రత్యేక పోలీసులు చీడిగుమ్మల చేరుకున్నారు. టీడీపీ వర్గీయులపై దాడికి దిగిన వైసీపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. క్షతగాత్రులను నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని డీఎస్పీ తెలిపారు.

ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు రాజీనామా

కోటవురట్ల, మే 4: సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల చైర్మన్ పదవికి రాజీనామా డీవీ సూర్యనారాయణరాజు రాజీనామా చేశారు. ఈ మేరకు ఫ్యాక్స్ ద్వారా వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి రాజీనామా లేఖను పంపారు. ఫలితాలు వెల్లడి అనంతరం మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల చైర్మన్ పదవీ బాధ్యతలు ఏప్రిల్ 1వ తేదీన విజయవాడలో చేపట్టానని, ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో తాను ఎటువంటి సేవలు చేయలేకపోయానన్నారు. రాజీనామా లేఖను సీఎం జగన్‌కు, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు పంపించినట్టు ఆయన తెలిపారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

అనకాపల్లి అసెంబ్లీ జనసేన పరం

» కొణతాల రామకృష్ణకు 64,329 మెజారిటీ

» ప్రతి రౌండులోనూ జనసేన ఆధిక్యం

అనకాపల్లిటౌన్/రూరల్/కొత్తూరు/తుమ్మపాల, జూన్ 4: అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ భారీ మెజారిటీతో జయకేతనం ఎగురవేశారు. వైసీపీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌పై జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ 64,329 ఓట్ల తేడా విజయం సాధించారు. మంగళవారం శంకరంలో జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండుకూ కొణతాల రామకృష్ణకు ఆధిక్యత పెరుగుతూ వచ్చింది. లెక్కింపు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు అనంతరం ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. మొదటి రౌండులో కొణతాలకు 4,342 ఓట్లు పోల్ కాగా, సమీప ప్రత్యర్థి అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు 3,289 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్‌లో 1,053 ఓట్లు ఆధిక్యత లభించింది. రెండో రౌండ్‌లో జనసేనకు 5,507 ఓట్లు రాగా వైసీపీకి 3,636 ఓట్లు లభించాయి. రెండో రౌండ్‌లో 1,871 ఓట్లు మెజారిటీ లభించింది. మూడో రౌండ్‌లో జనసేనకు 5,705 ఓట్లు రాగా వైసీపీకి 3,354 ఓట్లు వచ్చాయి. ఈ రౌండులో 2,351 ఓట్లు ఆధిక్యత లభించింది. నాల్గో రౌండ్‌లో జనసేనకు 6,217 ఓట్లు రాగా వైసీపీకి 2,698 ఓట్లు వచ్చాయి. ఈ రౌండులో జనసేనకు 3,519 ఓట్లు ఆధిక్యత వచ్చింది. ఐదో రౌండ్‌లో జనసేనకు 5,925 ఓట్లు రాగా వైసీపీకి 3,010 ఓట్లు వచ్చాయి. జనసేనకు 2,915 ఓట్ల ఆధిక్యత లభించింది. ఆరో రౌండ్‌లో జనసేనకు 6,089 ఓట్లు రాగా వైసీపీకి 3,403 ఓట్లు వచ్చాయి. ఈ రౌండులో జనసేనకు 2,686 ఓట్లు ఆధిక్యత వచ్చింది. ఏడో రౌండులో జనసేనకు 6,362 ఓట్లు రాగా వైసీపీకి 2900 ఓట్లు వచ్చాయి. ఈ రౌండులో జనసేనకు 3,462 ఓట్ల ఆధిక్యత లభించింది. ఎనిమిదవ రౌండులో జనసేనకు 5,896, వైసీపీకి 2,395 ఓట్లు లభించాయి. జనసేనకు 3501 ఓట్లు ఆధిక్యత లభించింది. తొమ్మిదవ రౌండులో జనసేనకు 6,097 ఓట్లు రాగా వైసీపీకి 2,299 ఓట్లు లభించాయి. ఈ రౌండులో జనసేనకు 3,798 ఆధిక్యత లభించింది. పదో రౌండులో జనసేనకు 6,667 ఓట్లు రాగా వైసీపీకి 2857 ఓట్లు లభించాయి. ఈ రౌండులో జనసేనకు 3,810 ఓట్లు ఆధిక్యత లభించింది. 11వ రౌండులో జనసేనకు 5,882 ఓట్లు రాగా వైసీపీకి 2,920 ఓట్లు లభించాయి. ఈ రౌండులో 2,962 ఆధిక్యత జనసేనకు లభించింది. 12వ రౌండులో జనసేనకు 6,036 ఓట్లు, వైసీపీకి 2,381 ఓట్లు రాగా.. జనసేనకు 3,655 ఆధిక్యత సాధించింది. 13వ రౌండులో జనసేనకు 5,906 ఓట్లు రాగా వైసీపీకి 2,038 ఓట్లు వచ్చాయి. ఈ రౌండులో జనసేనకు 3,868 ఓట్ల ఆధిక్యత లభించింది.

14వ రౌండులో జనసేనకు 6,331 ఓట్లు రాగా వైసీపీకి 1,916 ఓట్లు లభించాయి. జనసేనకు 4415 ఓట్లు ఆధిక్యత లభించింది. 15వ రౌండులో జనసేనకు 6,117 ఓట్లు రాగా వైసీపీకి 1,822 ఓట్లు లభించాయి. ఈ రౌండులో జనసేనకు 4,295 ఓట్ల ఆధిక్యత లభించింది. 16వ రౌండులో జనసేనకు 8,743 ఓట్లు రాగా వైసీపీకి 2,291 ఓట్లు లభించగా.. జనసేనకు 6,452 ఓట్ల మెజారిటీ లభించింది. 17వ రౌండులో జనసేనకు 7,829 ఓట్లు రాగా వైసీపీకి 2,280 ఓట్లు వచ్చాయి. ఈ రౌండులో జనసేనకు 5,549 ఓట్ల మెజారిటీ వచ్చింది. 18వ రౌండులో జనసేనకు 7,065 ఓట్లు రాగా వైసీపీకి 2,898 ఓట్లు పడ్డాయి. ఈ రౌండులో జనసేన 4,167 ఓట్లతో ఆధిక్యత సాధించింది.

తొలి రౌండ్ నుంచి 'సుందరపు' ఆధిక్యం

» అన్ని రౌండ్లలో జనసేన జైత్రయాత్ర

» ఎలమంచిలిలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ

ఎలమంచిలి, జూన్ 4: ఎలమంచిలి నియోజవర్గ ఎన్నికల ఫలితాల్లో తొలి రౌండ్ నుంచి 18 రౌండ్ల వరకూ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ తన ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి యూవీ రమణమూర్తిరాజుపై విజయం సాధించారు. కనీసం వైసీపీ అభ్యర్థి కన్నబాబు రాజు సొంత మండలం రాంబిల్లిలోనూ ఆయనకు గట్టి దెబ్బ తగిలింది. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,06,394 కాగా, 1,77,374 పోలయ్యాయి. వీటిలో జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్‌కు 1,06,891 ఓట్లు రాగా.. వైసీపీ అభ్యర్థి యూవీ రమణమూర్తి రాజుకు 59,166 మాత్రమే దక్కాయి. దీంతో సుందరపు 47,725 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించారు. 18 రౌండ్‌లలో కనీసం ఏ ఒక్క రౌండ్‌లోనూ వైసీపీ ఆధిక్యత కనబరచకపోవడం విశేషం. ఓట్ల లెక్కింపు తొలి రౌండ్ మండలంలోని ఏటికొప్పాక నుంచి ప్రారంభమైంది. తొలి రౌండ్‌లో జనసేనకు 5,499 ఓట్లు రాగా, వైసీపీకి 3,211 ఓట్లు దక్కాయి. ఈ రౌండ్‌లో జనసేనకు 2,288 ఓట్ల మెజారిటీ వచ్చింది. రెండో రౌండ్‌లో జనసేనకు 5,693 ఓట్లు రాగా, వైసీపీకి 3,716 ఓట్లు దక్కగా జనసేనకు 1,977 మెజారిటీ వచ్చింది. మూడో రౌండ్‌లో జనసేనకు 5,700 ఓట్లు రాగా, వైసీపీకి 3,067 ఓట్లు దక్కాయి. జనసేనకు 2,633 మెజారిటీ వచ్చాయి. నాలుగో రౌండ్‌లో జనసేనకు 6,014 ఓట్లు రాగా, వైసీపీకి 2,735 ఓట్లు వచ్చాయి. జనసేనకు 3,279 మెజారిటీ సాధించారు. ఐదో రౌండ్‌లో జనసేనకు 6,850 ఓట్లు రాగా, వైసీపీకి 4,326 ఓట్లు వచ్చాయి. జనసేనకు 2,524 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఆరో రౌండ్‌లో జనసేనకు 5,633 ఓట్లు సాధించుకోగా, వైసీపీకి 2,857 ఓట్లు దక్కాయి. జనసేన మెజార్టీ 2,778 వచ్చాయి. ఏడో రౌండ్‌లో జనసేనకు 5,358 ఓట్లు రాగా, వైసీపీకి 3,964 ఓట్లు దక్కాయి. జనసేన మెజార్టీ 1,394 ఓట్లు సాధించాయి. ఎనిమిదో రౌండ్‌లో జనసేనకు 6,202 ఓట్లు సాధించగా, వైసీపీకి 3,781 దక్కాయి. జనసేన మెజార్టీ 2,421 వచ్చాయి. తొమ్మిదవ రౌండ్‌లో జనసేనకు 5,588 ఓట్లు రాగా, వైసీపీకి 3,374 దక్కాయి. జనసేన మెజార్టీ 2,214 వచ్చాయి. పదో రౌండ్‌లో జనసేన పార్టీకి 5,911 ఓట్లు రాగా, వైసీపీకి 3,224 ఓట్లు వచ్చాయి. జనసేనకు మెజార్టీ 2,687 ఓట్లు వచ్చాయి. 11 రౌండ్‌లో జనసేనకు 6,100 ఓట్లు రాగా, వైసీపీకి 3,094 ఓట్లు దక్కాయి. జనసేన మెజార్టీ 3,006 ఓట్లు సాధించింది.

12వ రౌండ్‌లో జనసేనకు 6,174 ఓట్ల రాగా, వైసీపీకి 2,810 ఓట్లు వచ్చాయి. జనసేనకు మెజార్టీ 3,364 ఓట్లు వచ్చాయి. 13వ రౌండ్‌లో జనసేనకు 6,001 ఓట్లు రాగా, వైసీపీకి 3,716 ఓట్ల దక్కాయి. జనసేన మెజార్టీ 2,285 ఓట్లు వచ్చాయి. 14వ రౌండ్‌లో జనసేనకు 6,261 ఓట్లు సాధించగా, వైసీపీకి 3,471 ఓట్లు దక్కాయి. జనసేన మెజార్టీ 2,790 ఓట్లు వచ్చాయి. 15వ రౌండ్‌లో జనసేనకు 6,295 ఓట్లు రాగా, వైసీపీకి 3,523 ఓట్లు వచ్చాయి. జనసేన మెజార్టీ 2,772 ఓట్లు లభించాయి. 16వ రౌండ్‌లో జనసేనకు 6,814 ఓట్లు రాగా, వైసీపీకి 3,249 ఓట్లు దక్కాయి. జనసేన మెజార్టీ 3,565 ఓట్లు సాధించాయి. 17వ రౌండ్‌లో జనసేనకు 6,680 ఓట్లు రాగా, వైసీపీకి 3,022 మాత్రమే వచ్చాయి. జనసేనకు మెజార్టీ 3658 ఓట్లు వచ్చాయి. 18వ రౌండ్‌లో జనసేనకు 4,118 ఓట్లు రాగా, వైసీపీకి 2,026 దక్కాయి. జనసేనకు 2,092 ఓట్లు మెజారిటీ సాధించింది.

ఆది నుంచి 'పేట'లో టీడీపీ ఆధిక్యం

» వంగలపూడి అనితకు 43వేలకు పైగా మెజారిటీ

» నాలుగు మండలాల్లోనూ ఆధిక్యం

పాయకరావుపేట, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో పాయకరావుపేట అసెంబ్లీ స్థానానికి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంగలపూడి అనిత మొదటి రౌండ్ నుంచి 21 రౌండ్ వరకు ఆధిక్యం ప్రదర్శించారు. ఎస్సీ నియోజవర్గంలో 9 మంది పోటీ చేశారు. నియోజకవర్గంలోని పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో 2,06,626 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు అర్ధరాత్రి వరకు బారులు తీరి ఓట్లు వేశారు.

రౌండ్లవారీగా వివరాలు..

టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు పోలైన ఓట్లు, వచ్చిన మెజారిటీని రౌండ్ల వారీగా ఇలా ఉన్నాయి. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థిని అనితకు 4,630 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు 3,570 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో అనితకు 1,060 ఆధిక్యత వచ్చింది. రెండో రౌండ్‌లో కూటమికి 5,711 ఓట్లు, వైసీపీకి 4,296 ఓట్లు రాగా.. కూటమికి 1,415 ఓట్లు అధిక్యత లభించింది. మూడో రౌండ్‌లో కూటమికి 5,044, వైసీపీకి 4,137 ఓట్లు రాగా కూటమికి 907 ఓట్లు ఆధిక్యత వచ్చింది. నాల్గో రౌండ్‌లో కూటమికి 6,322, వైసీపీకి 4,171 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,151 ఓట్లు ఆధిక్యత వచ్చింది. ఐదో రౌండ్‌లో కూటమికి 5,171, వైసీపీకి 2,716 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,455 ఓట్లు ఆధిక్యత వచ్చింది. ఆరో రౌండ్‌లో కూటమికి 4,494, వైసీపీకి 2,925 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 1,569 ఓట్లు అధిక్యత వచ్చింది. ఏడో రౌండ్‌లో కూటమికి 5,788, వైసీపీకి 3,095 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,693 ఓట్లు అధిక్యత వచ్చింది. ఎనిమిదో రౌండ్‌లో కూటమికి 5,057, వైసీపీకి 3,247 ఓట్లు రాగా ఈ రౌండ్‌లో కూటమికి 1,810 ఓట్లు అధిక్యత వచ్చింది. తొమ్మిదో రౌండ్‌లో కూటమికి 5,739, వైసీపీకి 4,675 ఓట్లురాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 1,064 ఓట్ల అధిక్యత వచ్చింది. పదో రౌండ్‌లో కూటమికి 6,162, వైసీపీకి 4,817 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 1,345 ఓట్ల అధిక్యత వచ్చింది. 11వ రౌండ్‌లో కూటమికి 6,425, వైసీపీకి 4,458 ఓట్లురాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 1.967 ఓట్ల అధిక్యత వచ్చింది. 12వ రౌండ్‌లో కూటమికి 5.586, వైసీపీకి 3.618 ఓట్లురాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 1.968 ఓట్ల అధిక్యత లభించింది. 13వ రౌండ్‌లో కూటమికి 5,839, వైసీపీకి 3,000 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,839 ఓట్ల అధిక్యత వచ్చింది. 14వ రౌండ్‌లో కూటమికి 6,787, వైసీపీకి 3,852 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,935 ఓట్ల ఆధిక్యత వచ్చింది. 15వ రౌండ్‌లో కూటమికి 6,604, వైసీపీకి 3,247 ఓట్లు రాగా ఈ రౌండ్‌లో కూటమికి 3,357 ఓట్ల ఆధిక్యత వచ్చింది. 16వ రౌండ్‌లో కూటమికి 5,527, వైసీపీకి 3,640 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 1,887 ఓట్ల ఆధిక్యత లభించింది. 17వ రౌండ్‌లో కూటమికి 6,165, వైసీపీకి 3,689 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,476 ఓట్ల ఆధిక్యత వచ్చింది. 18వ రౌండ్‌లో కూటమికి 6,042, వైసీపీకి 3,055 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,987 ఓట్ల ఆధిక్యత వచ్చింది. 19వ రౌండ్‌లో కూటమికి 5,642, వైసీపీకి 2,766 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 2,876 ఓట్ల ఆధిక్యత లభించింది. 20వ రౌండ్‌లో కూటమికి 5,725, వైసీపీకి 3,896 ఓట్లు రాగా ఈ రౌండ్‌లో కూటమికి 1,829 ఓట్ల ఆధిక్యత వచ్చింది. ఇక 21వ రౌండ్‌లో కూటమికి 4,215, వైసీపీకి 2,744 ఓట్లు రాగా.. ఈ రౌండ్‌లో కూటమికి 1,471 ఓట్ల ఆధిక్యత లభించింది.

పోస్టల్ బ్యాలెట్లు..

పోస్టల్ బ్యాలెట్‌లో పోలైన 2,140 ఓట్లను పరిశీలిస్తే.. వీటిలో కూటమి అభ్యర్థిని వంగలపూడి అనితకు 1,367 ఓట్లు, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు 701 ఓట్లు పోలవగా.. వీటిలో కూటమి అభ్యర్థికి 666 ఆధిక్యత వచ్చింది. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని వంగలపూడి అనిత 43,727 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.

'పెందుర్తి' విజేత పంచకర్ల రమేశ్‌బాబు

» 81,870 ఓట్ల మెజారిటీ

పెందుర్తి, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు గెలుపొందారు. తొలి రౌండ్ నుంచి ఆయన ఆధిక్యత ప్రదర్శిస్తూ వచ్చిన ఆయన 81,870 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 'పెందుర్తి'లో మొత్తం 2,28,740 ఓట్లు పోలవ్వగా 22 రౌండ్లలో లెక్కింపు చేపట్టారు. మొదటి రౌండులో 9,574 ఓట్లకు గాను పంచకర్లకు 5,482, అదీప్‌రాజ్‌కు 3,583 ఓట్లు వచ్చాయి. రెండో రౌండులో 11,281 ఓట్లకు గాను పంచకర్లకు 6,633, అదీప్‌రాజ్‌కు 4,045, మూడో రౌండులో 9,771కు గాను రమేశ్‌బాబుకు 6,159, అన్నంరెడ్డికి 3,168 ఓట్లు వచ్చాయి. నాలుగో రౌండులో 7,429 ఓట్లకు గాను పంచకర్లకు 4,597, అదీప్‌రాజ్‌కు 2,487, ఐదో రౌండులో 11,938కు రమేశ్‌బాబుకు 7,816, అన్నంరెడ్డికి 3,583, ఆరో రౌండులో 11,916కు గాను పంచకర్లకు 7,921, అదీప్‌రాజ్‌కు 3,377, ఏడో రౌండులో 11,127 ఓట్లకు గాను పంచకర్లకు 6,388, అదీప్‌రాజ్‌కు 4,247 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా ఎనిమిదో రౌండులో 12,646 ఓట్లు రాగా, ఇందులో పంచకర్లకు 8,071, అదీప్‌రాజ్‌కు 3,841, తొమ్మిదో రౌండులో 9,541కు గాను రమేశ్‌బాబకు 6,948, అన్నంరెడ్డికి 2,159, పదో రౌండులో 10,631 ఓట్లకు పంచకర్లకు 7,212, అదీప్‌రాజ్‌కు 2,892, 11వ రౌండులో 9,119కు గాను రమేశ్‌బాబుకు 6,444, అదీప్‌రాజ్‌కు 2,219 ఓట్లు లభించాయి. 12వ రౌండులో 9,656 ఓట్లకు గాను పంచకర్లకు 7,058, అదీప్‌రాజ్‌కు 2,078, 13వ రౌండులో 10,508కు జనసేనకు 7,293, వైసీపీకి 2,747, 14వ రౌండులో 9,552 ఓట్లకు పంచకర్లకు 6,804, అదీప్‌రాజ్‌కు 2,246, 15వ రౌండులో 10,371కు రమేశ్‌బాబుకు 7,522, అన్నంరెడ్డికి 2,341 ఓట్లు లభించాయి.

16వ రౌండులో 10,429 ఓట్లకు గాను పంచకర్లకు 7,299, అదీప్‌రాజ్‌కు 2,570, 17వ రౌండులో 11,856కు జనసేనకు 8,224, వైసీపీకి 2,981, 18వ రౌండులో 13,054 ఓట్లకు గాను పంచకర్లకు 7,592, అదీప్‌రాజ్‌కు 4,729, 19వ రౌండులో 8,977కు రమేశ్‌బాబుకు 5,587, అన్నంరెడ్డికి 2,747, 20వ రౌండులో 10,492కు పంచకర్లకు 6,054, అదీప్‌రాజ్‌కు 3,702, 21వ రౌండులో 8,908కు పంచకర్లకు 4,755, అదీప్‌రాజ్‌కు 2,979 ఓట్లు వచ్చాయి. మొత్తంమీద పంచకర్ల రమేశ్‌బాబుకు 1,49,611 ఓట్లు రాగా అదీప్‌రాజ్‌కు 67,741 ఓట్లు వచ్చాయి.

'సుందరపు' అఖండ విజయం

» 'ఎలమంచిలి' చరిత్రలో భారీ మెజారిటీ

» కూటమి పార్టీ నేతలు, శ్రేణులు, కుటుంబ సభ్యుల సమిష్టి కృషి

ఎలమంచిలి, జూన్ 4 : ఎలమంచిలి నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి యూవీ రమణమూర్తిరాజుపై అఖండ విజయం సాధించారు. ఎంతో ఉత్కంఠ భరితంగా ప్రారంభమైన ఓట్ల కౌంటింగ్‌లో ఆరంభం నుంచి పైచేయి సాధించారు. కూటమి అభ్యర్థి విజయంతో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తల్లో ఆనందం మిన్నంటింది. అనకాపల్లి శంకరం వద్ద కళాశాలలో మంగళవారం జరిగిన కౌంటింగ్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా ప్రారంభమైంది. ఓట్ల లెక్కింపు తొలి రౌండ్ నుంచే సుందరపు ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి యూవీ రమణమూర్తిరాజుపై పైచేయి సాధించారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,06,394 కాగా.. వీటిలో 1,77,374 ఓట్లు పోలయ్యాయి. ఇందులో జనసేనకు 1,06,891 ఓట్లు, వైసీపీకి 59,166 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ఫలితాలు అందాల్సి ఉంది. దీంతో సుందరపు ఊహించని రీతిలో 47,725 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయం సొంతం చేసుకున్నారు. నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలి భారీ మెజారిటీ కావడం విశేషం.

గతంలో టీడీపీ సీనియర్ నేత పప్పల చలపతిరావు ఎమ్మెల్యేగా తన ప్రత్యర్థిపై సుమారు 24 వేల ఓట్లతో గెలుపొందిన చరిత్ర ఇప్పటివరకూ ఉంది. దీంతో సుందరపు విజయకు మార్‌కు జనసేన రాష్ట్ర ప్రతినిధి, సోదరుడు సుందరపు సతీష్‌కుమార్ కుటుంబ సభ్యుల ఎనలేని కృషికి ప్రజల ఆశీస్సులు ఉండడంతో విజయ బావుటా ఎగురవేశారు.

ఉదయం నుంచి కొనసాగిన ఉత్కంఠతకు తెరపడింది. నియోజకవర్గంలో 14 టేబుళ్ల ద్వారా 18 రౌండ్‌లలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామం పోలింగ్ బూత్ నుంచి ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ఎలమంచిలి మునిసిపాలిటీ, రాంబిల్లి మండలం, మునగపాక, అచ్యుతాపురం మండలాల మీదుగా కొనసాగి తంతడి ఈవీఎంతో ముగిసింది.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం, జూన్ 4: ఓట్ల లెక్కింపులో తమను గెలిపించాలని కోరుతూ ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన పలు పార్టీల అభ్యర్థులు వరాహలక్ష్మీనృసింహస్వామిని మంగళవారం దర్శించుకున్నారు. తొలుత కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని తమ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు చేశారు. అనంతరం అంతరాలయంలో స్వామివారిని దర్శించుని ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత గోదాదేవి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చనల చేసి, వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో అనకాపల్లి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ, విశాఖ ఎంపీ కూటమి అభ్యర్థి శ్రీభరత్, గాజువాక వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, పెందుర్తి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు, చోడవరం వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ, గాజువాక టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఉన్నారు.

జగన్ పాలనపై ప్రజలు విరక్తి

» ఈ తీర్పే నిదర్శనం

» విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు



కేఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, జూన్ 4: రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజల్లో నెలకొన్న విరక్తికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తాయని టీడీపీ అభ్యర్థిగా చోడవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందిన కేఎస్ఎన్ఎస్ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుదారు. జగన్ పాలనలో ప్రజలు అనుభవించిన కష్టాలకు విసుగుచెందిన ప్రజలు ఈ తీర్పుతో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారన్నారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు పాలనా సమర్థత, పవన్ కల్యాణ్ నిబద్ధత, మోదీ సహకారంపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసం, రాష్ట్రం బాగుపడాలన్న ఆకాంక్ష ఈ తీర్పు ద్వారా స్పష్టమైందన్నారు. ఇంత భారీ మెజారిటీతో విజయం కట్టబెట్టిన ప్రజల విశ్వాసం నిలబెట్టుకునేలా తమ కూటమి పాలన ఉంటుందని రాజు స్పష్టం చేశారు.

ప్రజలు విజ్ఞతతో కూటమికి ఓటు వేశారు..

» లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ



కొత్తూరు, జూన్ 4: రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రజలంతా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి ఆదరించారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కౌంటింగ్‌లో కూటమికి వస్తున్న ప్రజాదరణ చూస్తే ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో రాజకీయ మార్పు కోరుతూ లోక్‌సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ కూటమికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో చదువుకున్న యువత కూటమికి మద్దతు పలికారన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసే విధంగా పరిపాలన చేశారన్నారు. ముఖ్యమంగా అహంకారమే జగన్‌కు దెబ్బతీసిందన్నారు. రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుతూ కూటమికి ఓటు వేశారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రం సంక్షోభంలో కురుకుపోయిందని, వ్యవసాయం పూర్తిగా నిర్వీర్యం కావడమే కాకుండా నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నూకాంబికను దర్శించుకున్న సీఎం రమేశ్ దంపతులు



నూకాంబికను దర్శించుకుంటున్న సీఎం రమేశ్ దంపతులు



కొణతాలను సత్కరించి చిత్రపటాన్ని అందించిన జయవీర్

అనకాపల్లి టౌన్, జూన్ 4 : స్థానిక నూకాంబిక అమ్మవారిని బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారికి బాలాలయంలో సీఎం రమేశ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వాదం అందించారు. అలాగే జనసేన అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కొణతాల రామకృష్ణ, అతను అల్లుడు భీమరశెట్టి రాంకీకి టీడీపీ నాయకులు సాదరంగా స్వాగతం పలికి దగ్గరుండి దర్శనం చేయించారు. అనంతరం ఆలయ మండపంలో కొణతాలను టీడీపీ యువ నాయకుడు దాడి జయవీర్ సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

కూటమి విజయంపై టీడీపీ నేతల హర్షం

అనకాపల్లి టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు పట్టం కట్టడం పట్ల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి విజయానికి పాటుపడిన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలకు వారు అభినందనలు తెలిపారు.

మంచి చేసే వారికే ఓటేశారు..



బత్తుల తాతయ్యబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

మంచి చేసే వారికే జనం ఓటు వేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు మంచి చేస్తారని భావించి ప్రజలు ఈ ఎన్నికల్లో అధికారం కట్టబెట్టారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. ఇసుక, మద్యం దోపిడీ ప్రజలకు తెలిసింది. ప్రజలు ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పారు.

ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు



ప్రగడ నాగేశ్వరరావు, టీడీపీ ఎలమంచిలి ఇన్‌చార్జి

ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అభివృద్ధి చేయడం వదిలి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు. జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడే అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగు పడుతుందని ప్రజలు విశ్వసించారు. జిల్లాలో బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌పై నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించారు.

ప్రజావేదిక కూల్చివేతతో జగన్ పతనం ప్రారంభం



బుద్ధ నాగజగదీశ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజావేదికను కూల్చివేయడంతో జగన్ పతనం ప్రారంభమైంది. ప్రజావేదికను కూల్చడం పట్ల అప్పట్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత కనపడింది. అంతేకాకుండా చంద్రబాబును 53 రోజులు పాటు అరెస్టు చేసి జైలుకు పంపడంతో ప్రజల్లో జగన్‌పై మరింత వ్యతిరేకత కనిపించింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి ప్రజల నమ్మకాన్ని నిలబెడతారు.

ఇది ప్రజా విజయం



పీవీజీ కుమార్, టీడీపీ మాడుగుల ఇన్‌చార్జి

ఇది ప్రజా విజయం. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని రాష్ట్ర ప్రజలు ప్రేమతో స్వాగతించి గెలిపించినందుకు ధన్యవాదాలు. కనీసం రహదారులు కూడా నిర్మించలేని దౌర్భగ్య స్థితిలో వైసీపీ పాలన సాగించింది. అన్ని రంగాల్లో దోపిడీ పెరిగింది. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.



ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024

తొలిసారి చట్టసభలకు ఎంపీ, ఎమ్మెల్యేలుగా గెలిచిన నేతలు

విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి విశాఖ జిల్లాలోని రెండు పార్లమెంట్, నాలుగు అసెంబ్లీ స్థానాలు నుంచి పలువురు అభ్యర్థులు తొలిసారి పార్లమెంట్, అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. వీరిలో విశాఖ పార్ల మెంట్ నుంచి కూటమి అభ్యర్థిగా అద్భుత విజయాన్ని నమోదు చేసిన మతుకుమిల్లి శ్రీభరత్ తొలిసారి పార్లమెంట్‌కు ఎంపికయ్యారు. అరకు పార్లమెంట్ నుంచి గుమ్మ తనూజారాణి, విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఎలమంచిలి నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన సుందరపు విజయ్‌కుమార్, పాడేరు నుంచి వైసీపీ అభ్యర్థిగా విజయం సాధించిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరకు అసెంబ్లీ నుంచి గెలుపొందిన రేగం మత్స్యలింగం తొలిసారి అసెంబ్లీలో ప్రవేశించనున్నారు.



కలెక్టర్ రవిపట్టన్ శెట్టి నుంచి డిక్లరేషన్ పత్రాన్ని అందుకుంటున్న అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్

విజయోత్సాహం

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జిల్లా కేంద్రాలైన అనకాపల్లి, పాడేరులలో మంగళవారం ప్రశాంత వాతావరణంలో సాగింది. ఫలితాల కోసం గత ఇరవై మూడు రోజులుగా ఉత్కంఠతో ఎదురు చూస్తున్న అభ్యర్థులు, ఆయా పార్టీల శ్రేణులు వేకువనే చేరుకోవడంతో కోలాహల వాతావరణం నెలకొంది. అనకాపల్లి జిల్లాలో కూటమి అభ్యర్థులు విజయభేరి మోగించగా, అల్లూరి జిల్లాలో వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. టీడీపీ, జనసేన అభ్యర్థులు మొదటి రౌండ్ నుంచే ఆధిక్యం ప్రదర్శించడంతో వారి ఆనందానికి అవధులులేవు.


విజయం సాధించిన అనంతరం డిక్లరేషన్‌ను అందుకుంటున్న నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడు


విజయం సాధించిన అనంతరం డిక్లరేషన్ పత్రాన్ని చూపుతున్న పాయకరావుపేట టీడీపీ అభ్యర్థిని వంగలపూడి అనిత


కౌంటింగ్ హాలు వద్ద విజయకేతనం చూపుతున్న చోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు


అనకాపల్లిలో ఎన్నికల అధికారి నుంచి డిక్లరేషన్ పత్రాన్ని అందుకుంటున్న మాడుగుల టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి


ఎన్నికల అధికారి నుంచి డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న అనకాపల్లి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ, చిత్రంలో పీలా గోవింద, రత్నాకర్


విజయం అనంతరం కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వస్తున్న ఎలమంచిలి జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్


ఆర్వో నుంచి డిక్లరేషన్ పత్రాన్ని అందుకుంటున్న పెందుర్తి నుంచి జనసేన తరపున పోటీ చేసిన పంచకర్ల రమేష్‌బాబు



అనకాపల్లిలో ఓట్ల లెక్కింపు జరుగుతున్న దృశ్యం


అనకాపల్లిలోని ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో కౌంటింగ్ కేంద్రం బయట పహారా కాస్తున్న కేంద్ర పోలీసు బలగాలు


కౌంటింగ్ కేంద్రానికి వాహనాలపై వచ్చేవారి పాస్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు


అనకాపల్లి కౌంటింగ్ కేంద్రంలో వాకీటాకీ ద్వారా ఏర్పాట్ల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ రవిపట్టన్ శెట్టి


అరకులోయ అసెంబ్లీకి చెందిన కౌంటింగ్ ఫారాలను పరిశీలిస్తున్న అల్లూరి జిల్లా కలెక్టర్ విజయసునీత, రిటర్నింగ్ ఆఫీసర్ అభిషేక్

మంత్రులు గల్లంతు

- గాజువాకలో ఓడిన అమర్‌నాథ్... ప్రత్యర్థి పల్లాకు వచ్చిన మెజారిటీ కంటే తక్కువ ఓట్లు
- అనకాపల్లి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయిన మరో మంత్రి బూడి ముత్యాలనాయుడు
- విశాఖలో లోక్‌సభకు పోటీచేసిన మంత్రి బొత్స భార్య ఝాన్సీ, ..

మాడుగుల సెగ్మెంట్‌లో మంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఓటమి

విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తాజా ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, బూడి ముత్యాలనాయుడు కూటమి అభ్యర్థుల చేతిలో ఘోర పరా జయం పాలయ్యారు. 2019 ఎన్నికల్లో మాడుగుల నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బూడి ముత్యాలనాయుడు ప్రస్తుతం జగన్ కేబినెట్‌లో డిప్యూటీ సీఎంగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. తాజా ఎన్నికల్లో అధిష్ఠానం ఆయన్ను అనకాపల్లి నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీకి దింపింది. కూటమి తరపున పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ చేతిలో ముత్యాలనాయుడు సుమారు 2,90,265 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. మరో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ 2019 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. జగన్ కేబినెట్‌లో చివరి రెండేళ్లలో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తాజా ఎన్నికల్లో ఆయన్ను గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా వైసీపీ అధిష్ఠానం పోటీకి దింపగా, టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు చేతిలో ఘోరపరాజయం పాలయ్యారు. గాజువాకలో పోస్టల్ బ్యాలెట్‌లతో కలిపి మొత్తం 2,34,329 ఓట్లు పోలవ్వగా టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు 67 శాతం ఓట్లు (1,57,703 ఓట్లు) దక్కగా, అమర్‌నాథ్‌కు 62,468 ఓట్లు (26.6 శాతం) మాత్రమే పడ్డాయి.

అమర్‌నాథ్‌కు పడిన మొత్తం ఓట్లు టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు వచ్చిన మెజారిటీ కంటే తక్కువ కావడం విశేషం. ఇదిలావుండగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ భార్య ఝాన్సీలక్ష్మి విశాఖ లోక్‌సభకు వైసీపీ నుంచి పోటీచేసి, టీడీపీ అభ్యర్థి మతుకుమిల్లి భరత్ చేతిలో 5.04 లక్షల ఓట్లు తేడాతో ఘోరపరాజయం పాలయ్యారు. రాష్ట్రంలోనే ఇది రికార్డు మెజారిటీ కావడం విశేషం. మరోవైపు మాడుగుల నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనురాధ టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి చేతిలో భారీ తేడాతో ఓటమి పాలయ్యారు.

విశాఖ జిల్లాలోనూ కూటమి జోరు

- జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలూ కైవసం
- నాలుగు సెగ్మెంట్లలో టీడీపీ, రెండుచోట్ల జనసేన, ఒకచోట బీజేపీ అభ్యర్థుల ఘన విజయం
- మూడు దశాబ్దాల అనంతరం పూర్తిస్థాయి పట్టు సాధించిన టీడీపీ

(అనకాపల్లి/విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం జిల్లాలో కూటమి దుమ్ము రేపింది. మొత్తం క్లీన్ స్వీప్ చేసేసింది. జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా నాలుగింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో జనసేన, ఒకచోట బీజేపీ పోటీ చేశాయి. అన్నిచోట్ల కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించారు. అధికార పార్టీ వైసీపీ బొక్క బోర్లా పడింది.

● రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు కలిగిన భీమిలిలో తెలుగుదేశం అభ్యర్థి గంటా శ్రీనివాసరావు భారీ మెజారిటీతో విజయం సాధించారు. గంటా శ్రీనివాసరావుకు 1,47,081 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 71,736 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి అడ్డాల వెంకటరామరాజు 4,297 ఓట్లు వచ్చాయి. గంటా శ్రీనివాసరావుకు 92,401 ఓట్ల మెజారిటీ లభించింది.

● విశాఖ తూర్పు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మరోసారి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. వెలగపూడికి 1,29,185 ఓట్లు, సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు 59,774 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి గుత్తల శ్రీనివాస్‌కు 3,363 ఓట్లు వచ్చాయి. రామకృష్ణబాబుకు 70,877 ఓట్ల ఆధిక్యం లభించింది.

● విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్‌కు 97,868 ఓట్లు, సమీప ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు 33,274 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి వాసుపల్లి సంతోష్‌కుమార్‌కు 3,940 ఓట్లు వచ్చాయి. వంశీకృష్ణకు 64,594 ఓట్ల మెజారిటీ వచ్చింది.

● విశాఖ ఉత్తర నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజుకు 1,05,278 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి కేకే రాజుకు 59,174 ఓట్లు, జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణకు 4,558 ఓట్లు వచ్చాయి. విష్ణుకుమార్‌రాజు 47,534 మెజారిటీతో కేకే రాజుపై విజయం సాధించారు.

● విశాఖ పశ్చిమలో సిట్టింగ్ ఎమ్మెల్యే పి.గణబాబుకు 90,805 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనందకుమార్‌కు 55,621 ఓట్లు రాగా నోటాకు 1002 ఓట్లు వచ్చాయి. గణబాబు 35,184 మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించారు.

● గాజువాకలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు 1,55,587 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు 61,529 ఓట్లు, సీపీఎం అభ్యర్థి మరడాన జగ్గునాయుడుకు 3,831 ఓట్లు వచ్చాయి. పల్లా శ్రీనివాసరావు 95,235 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.

● పెందుర్తిలో జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబుకు 1,41,859 ఓట్లు రాగా సిట్టింగ్ ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు 64,671 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి భగత్‌కు 3,960 ఓట్లు వచ్చాయి. పంచకర్లకు 77,188 ఓట్ల భారీ మెజారిటీ దక్కింది. కాగా పంచకర్ల మెజారిటీ కంటే వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్‌కు వచ్చిన ఓట్లు తక్కువ కావడం విశేషం.

కూటమిలో ఫుల్ జోష్

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు కూటమి అభ్యర్థుల్లో ఫుల్ జోష్‌ను నింపాయి. అంచనాలకు అందనంత ఘన విజయం లభించడంతో నేతలు ఊబ్బితబ్బివుతున్నారు. అధికారంలోకి వస్తామన్న గట్టి నమ్మకం ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఇన్ని స్థానాలు వస్తాయని, విశాఖలో క్లీన్‌స్వీప్ చేస్తామని ఊహించలేదంటున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీకి ఓటమి ఎదురైనా విశాఖలో నాలుగు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది. ఆ పార్టీకి నగరంలో పటిష్ఠ నాయకత్వం, కేడర్ ఉంది. దీనికి తోడు జనసేన, బీజేపీల పొత్తుతో వైసీపీని పూర్తిగా ఊడ్చి పారేసింది.

అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు సాధించిన ఓట్ల వివరాలు...

అనకాపల్లి

విజేత : కొణతాల రామకృష్ణ (జనసేన)
మెజార్టీ : 64,329
మొత్తం ఓటర్లు : 2,13,714
పోలైన ఓట్లు : 1,72,778

కొణతాల రామకృష్ణ (జనసేన)	1,15,126
ఎం.భరత్‌కుమార్ (వైసీపీ)	49,362
ఐ.ఆర్.గంగాధర్ (కాంగ్రెస్)	1895
ఎస్.మాణిక్యాలరావు (బీఎస్పీ)	1306
పి.అంబిక (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండి)	245
ఒమ్మి వెంకటయాదవ్ (సమాజ్‌వాదీ)	385
కనిశెట్టి సురేష్‌బాబు(జై భారత్ ఎన్‌పీ)	700
టి.వి.ఎస్ముకుంద (ప్రజాప్రస్థాం)	229
డి.అప్పారావు (రిపబ్లికన్ ఆఫ్ ఇండి)	275
ఆర్.సిహెచ్.సూరిశెట్టి(ప్రేమ్‌జనతాదళ్)	436
ఆళ్ల సత్యరాజు (ఇండి)	314
కాసారపు సత్యనారాయణ (ఇండి)	652
నోటా	1853


రావికమతం మండలం చిలకవానిపాలెంలో ఎన్నికల ఫలితాలను టీవీలో వీక్షిస్తున్న గ్రామస్తులు

ఎలమంచిలి

విజేత : సుందరపు విజయ్‌కుమార్ (జనసేన)
మెజార్టీ : 47,725
మొత్తం ఓటర్లు : 2,06,394
పోలైన ఓట్లు : 1,77,374

ఎస్. విజయ్‌కుమార్ (జనసే)	1,06,891
యు.వి.రమణమూర్తిరాజు (వైసీపీ)	59166
ఎ.ఆర్.నరసింగరావు (కాంగ్రెస్)	1757
లంబా శ్రీనివాసరావు (బీఎస్పీ)	1387
బి.అమ్మాజమ్మ (పీపీఐ)	345
అరుణ్‌కుమార్ (నవరంగ్ కాంగ్రెస్)	1240
పూర్ణచంద్రరావు (జేబీఎన్ పార్టీ)	473
బి.నాగేశ్వరరావు(రిఫార్మ్ పార్టీ ఇండి)	615
ప్రగడ అన్నపూర్ణ (ఇండి)	443
మొల్లేటి రమేష్ (ఇండి)	664
నోటా	2376

పాయకరావుపేట

విజేత : వంగలపూడి అనిత (టీడీపీ)
మెజార్టీ : 43,727
మొత్తం ఓటర్లు : 2,50,744
పోలైన ఓట్లు : 2,05,346

వంగలపూడి అనిత (టీడీపీ) :	1,20,042
కంబాల జోగులు (వైసీపీ) :	76,315
బోని తాతారావు (కాంగ్రెస్) :	2,087
వి.కృష్ణసర్వరూప్ (డీబీపీ) :	1786
కె.నరసింహారావు (బీఎస్పీ) :	1637
భర్తి ఏసు (ఇండిపెండెంట్) :	543
శెటిబత్తుల ధర్మరాజు (ఇండి) :	425
పి.రామకృష్ణ (ప్రబుద్ధి రిపబ్లికన్) :	285
డి.నాగేశ్వరరావు (జైభారత్ నేషనల్) :	259
నోటా :	4,107

పాడేరు

విజేత : మత్స్యరాస విశ్వేశ్వరరాజు (వైసీపీ)
మెజార్టీ : 19,865
మొత్తం ఓటర్లు : 2,48,387
పోలైన ఓట్లు : 1,58,747

మత్స్యరాస విశ్వేశ్వరరాజు (వైసీపీ):	67,333
గిడ్డి ఈశ్వరి (టీడీపీ):	47,468
వంతాల సుబ్బారావు (స్వతంత్ర):	15,893
సతకా బుల్లిబాబు (కాంగ్రెస్):	13,271
సుర్ల అప్పారావు (బీఎస్పీ)	2,646
కిల్లో రంగారావు (భారత చైతన్య పార్టీ)	1,174
కింటుకూరి జోసెఫ్ (ఐపీబీపీ)	615
మినుముల రాంబాబు (ఎస్‌పీ)	757
దమంతి నాగేశ్వరరావు (జేబీఎన్‌పీ)	558
బొంగు అర్జునరావు (జేఎంబీపీ)	502
పల్లా మౌనిక (ఇండి)	1,910
అడపా శంకరరావు (ఇండి)	604
ఎస్.శంకరరావు (ఇండి)	742
చెట్రెకి ఎంపైయంబాబు (ఇండి)	1,100
డొంకాడ శివప్రసాద్ (ఇండి)	1,432
కొక్కుల కన్నబాబు (ఇండి)	1,005
నోటా	1,408

చోడవరం

విజేత : కేఎస్ఎన్ఎస్ రాజు (టీడీపీ)
మెజార్టీ : 41,706
మొత్తం ఓటర్లు : 2,17,484
పోలైన ఓట్లు : 1,84,026

కేఎస్ఎన్ఎస్ రాజు (టీడీపీ)	1,07,871
కరణం ధర్మశ్రీ (వైసీపీ) :	66,786
జగత శ్రీనివాసరావు (కాంగ్రెస్) :	2496
వేగి మహలక్ష్మీనాయుడు (బీఎస్పీ) :	1166
నవరాల గణేష్ (సీపీఐఎంఎల్ రిపబ్లికన్ పార్టీ)	671
పూరిచర్ల వివేకరాజు (ఇండి) :	394
నోటా :	3825

నర్సీపట్నం

విజేత : సిహెచ్.అయ్యన్నపాత్రుడు (వైసీపీ)
మెజార్టీ : 24,676
మొత్తం ఓటర్లు : 2,12,046
పోలైన ఓట్లు : 1,79,852

సిహెచ్.అయ్యన్నపాత్రుడు (టీడీపీ)	99849
పి.ఉమాశంకర్ గణేశ్ (వైసీపీ)	75,173
ఆర్.శ్రీరామమూర్తి (కాంగ్రెస్) :	1088
బొట్టా నాగరాజు (బీఎస్పీ) :	1244
చంద్రమౌళి(భారత చైతన్య యువజన)	300
నేతల నాగేశ్వరరావు (జై భీంరావ్ పార్టీ)	440
పైల సూర్య గణేశ్ (ఇండి) :	270
బైపురెడ్డి భద్రాచాలం (ఇండి) :	678
నోటా :	3824

అరకులోయ

విజేత : రేగం మత్స్యలింగం (వైసీపీ)
మెజార్టీ : 31,877
మొత్తం ఓటర్లు : 2,45,489
పోలైన ఓట్లు : 1,74,588

రేగం మత్స్యలింగం (వైసీపీ)	64,983
పాంగి రాజారావు (బీజేపీ)	32,933
శెట్టి గంగాధరస్వామి (కాంగ్రెస్)	11,895
లకే రాజారావు (బీఎస్పీ)	12,814
వంతాల రామన్న (ఇండి)	13,494
సివేరి అబ్రహం (ఇండి)	11,368
సమర్థి రఘునాథ్ (ఇండి)	10,555
గెమ్మెలి కృష్ణారావు (ఇండి)	2,054
రామకృష్ణ పుచ్చపూడి (ఇండి)	2,021
మోష్యా సుజాత (ఇండి)	2,098
నరాజి మధుబాబు (ఇండి)	1,419
సమర్థిభవాణి (స్వతంత్ర)	1,675
కిల్లో అనిల్‌కుమార్ (స్వతంత్ర)	975
చుంచు రాజాబాబు (స్వతంత్ర)	947
బురిడి ఉపేంద్ర (స్వతంత్ర)	1,206
ఏలియా చండా (స్వతంత్ర)	1,199
కమిడి నిర్మల (స్వతంత్ర)	938
నోటా	3567

మాడుగుల

విజేత : బండారు సత్యనారాయణ (టీడీపీ)
మెజార్టీ : 27,074
మొత్తం ఓటర్లు : 1,89,989
పోలైన ఓట్లు : 1,62,580

బి.సత్యనారాయణమూర్తి (టీడీపీ):	90,092
ఈర్లె అనురాధ (వైసీపీ):	63,018
బొడ్డు శ్రీనివాసరావు (కాంగ్రెస్):	1760
కరణం తిరుపతిరావు (బీఎస్పీ):	1666
తాళ్ల రవి (నవభారత్ నిర్మాణ్ పార్టీ):	532
లెక్కల ఈశ్వరరావు (జైభీం రావ్ భారత్ పార్టీ):	379
బూడి రవికుమార్ (ఇండి):	386
మూతల ఆరినాయుడు (ఇండి):	242
మల్లారపు లోవచంద్ (ఇండి):	427
నోటా :	4060

పెందుర్తి

విజేత : పంచకర్ల రమేశ్‌బాబు (జనసేన)
మెజార్టీ : 81,870
మొత్తం ఓటర్లు : 3,07,545
పోలైన ఓట్లు : 2,28,740

పంచకర్ల రమేశ్‌బాబు (జనసేన):	1,49,611
అన్నంరెడ్డి అదీప్‌రాజ్ (వైసీపీ):	67,742
భగత్ పిరిడి (కాంగ్రెస్):	4,224
బంగారి రమణ (బీఎస్పీ):	1,308
పెడిచెట్టి రమేశ్(నవరంగ్ కాంగ్రెస్):	944
మహేదేవ్ (జైభారత్):	763
వడ్డాది ఉదయ్‌కుమార్ (ఇండి):	547
ఈత రోజా (పిరమిడ్ పార్టీ):	372
గుంటూరు వెంకట నరసింహరావు (ఇండి)	335
అప్పలనాయుడు (ఇండి):	316
బోలెం మోహన్ (ఇండి):	302
కె.సన్యాసిరావు (ఇండి):	288
ఆడారి నాగరాజు (ఇండి):	235
ఏలూరు వెంకటరమణ (జనశక్తి)	324
నోటా (చెల్లనవి)	2,834

నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు

అనకాపల్లి కలెక్టరేట్, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో పోటీ చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులకు పోలైన పోస్టల్ బ్యాలట్ ఓట్ల వివరాలిలా వున్నాయి

మాడుగుల నియోజకవర్గంలో చెల్లిన మొత్తం ఓట్లు 2659. ఇందులో టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి 177, వైసీపీ అభ్యర్థిని ఈర్లె అనురాధ 825, కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు శ్రీనివాస్‌కు 24 రాగా, నోటా 10 పది ఓట్లు పడ్డాయి.

పెందుర్తి నియోజకవర్గంలో చెల్లిన మొత్తం ఓట్లు 3901. జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబుకు 2692, వైసీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజుకు 1041, కాంగ్రెస్ అభ్యర్థి పిరిడి భగత్‌కు 96 ఓట్లు రాగా నాటాకు 40 పడ్డాయి. చోడవరం నియోజకవర్గంలో చెల్లిన మొత్తం ఓట్లు 2612. టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ రాజుకు 1780, వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీకి 756, కాంగ్రెస్ అభ్యర్థి జె.శ్రీనివాసరావుకు 31, నోటాకు 24 ఓట్లు పడ్డాయి. పాయకరావుపేట నియోజకవర్గంలో చెల్లిన మొత్తం ఓట్లు 2140. టీడీపీ అభ్యర్థిని వంగలపూడి అనితకు 1367, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులుకు 701, కాంగ్రెస్ అభ్యర్థి బోణి తాతారావుకు 28, నోటాకు 17 ఓట్లు పడ్డాయి. ఎలమంచిలి నియోజకవర్గంలో చెల్లిన మొత్తం ఓట్లు 2116. జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్‌కు 1363, వైసీపీ అభ్యర్థి కన్నబాబురాజుకు 674,కాంగ్రెస్ అభ్యర్థి అనంత రామనర్సింగరావుకు 43, నోటా 9 ఓట్లు ఎడ్డాయి. అనకాపల్లి నియోజకవర్గంలో చెల్లిన మొత్తం ఓట్లు 2764. జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణకు 1941 వైసీపీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్‌కు 710, కాంగ్రెస్ అభ్యర్థి ఐఆర్ గంగాధర్ 54, నోటా 26 ఓట్లు వచ్చాయి. నర్సీపట్నం నియోజకవర్గంలో చెల్లిన మొత్తం ఓట్లు 301. టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు 1888, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్‌కు 1072, కాంగ్రెస్ అభ్యర్థి రుత్తల శ్రీరామమూర్తి 20, నోటాకు 14 ఓట్లు వచ్చాయి.

పేట ప్రజలకు రుణపడి ఉంటాను

పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత


కూతురుతో ఆనందాన్ని పంచుకుంటున్న అనిత

నక్కపల్లి, జూన్ 4: ఒక టీచర్‌గా వుండే తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్‌కల్యాణ్, జనసేన, బీజేపీ శ్రేణులకు జీవితాంతం రుణపడి వుంటానని పాయకరావుపేట నుంచి రెండోసారి గెలిచిన ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత ఆమె మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. రానున్న ఐదేళ్లలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఉపమాక ఆలయం అభివృద్ధి చేస్తామన్నారు. కోటవురట్ల మండలంలో ఊహించని విధంగా 5వేల ఓట్లు మెజారిటీ లభించిందన్నారు.

పరవాడలో పంచకర్లకు 327 ఓట్లు మెజారిటీ

పరవాడ, జూన్ 4 : వైసీపీకి కంచుకోట అయిన మండల కేంద్రం పరవాడలో జనసేన అభ్యర్థికి 327 ఓట్ల మెజారిటీ వచ్చింది. వైసీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ అభ్యర్థులకే ఇక్కడ ప్రజలు పట్టం కడుతున్నారు. పరవాడ నాలుగు బూత్‌ల్లో కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబుకు 2,060 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్‌కు 1,733 ఓట్లు వచ్చాయి. 327 ఓట్లు మెజారిటీ కూటమి అభ్యర్థి పంచకర్లకు లభించింది.

కూటమి శ్రేణుల్లో జోష్

▸▸ లెక్కింపు ప్రారంభమైన గంటకే కార్యకర్తల్లో ఉత్సాహం ▸▸ అభ్యర్థుల కార్యాలయాల వద్ద నాయకులు, అభిమానులు సందడి


అనకాపల్లి టౌన్ :జనసేన కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తల సందడి


ఎలమంచిలి : పప్పల చలపతిరావుకు స్వీట్లు తినిపిస్తున్న జనసేన పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను

అనకాపల్లి టౌన్/రూరల్/కొత్తూరు/తుమ్మపాల, జూన్ 4 : అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ విజయం సాధించడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైన దగ్గర నుంచి గ్లాసు గుర్తుకు మెజారిటీ పెరుగుతుండడంతో కూటమి నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెరిగింది. రింగురోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు తిలకించేందుకు భారీ ఎల్ఈడీ స్ర్కీన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న ఫలితాలు నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. జనసేన అనకాపల్లి అభ్యర్థి కొణతాల రామకృష్ణకు ప్రతి రౌండులోనూ అధిక్యత కొనసాగడంతో శ్రేణుల ఆనందానికి అవధుల్లేవు. పలువురు కార్యకర్తలు జనసేన జెండాతో బైకులపై తిరుగుతూ తమ విజయ చిహ్నాన్ని చాటిచెప్పారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు విగ్రహానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విజయోత్సవ కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచారు. నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపి విజయోత్సవానికి గుర్తుగా విక్టరీ చూపారు.


వంగలపూడి అనితకు శుభాకాంక్షలు తెలుపుతున్న గెడ్డం బుజ్జి


వంగలపూడి అనితకు శుభాకాంక్షలు తెలిపిన తోట నగేశ్

ఎలమంచిలిలో... ఎలమంచిలి నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ చారిత్రాత్మక విజయం సాధించడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. మంగళవారం ఎలమంచిలిలో పార్టీ శ్రేణులంతా ఎన్నికల కౌంటింగ్ వివరాలు తెలుసుకునేందుకు టీవీలను వీక్షించారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాకులు, జనసైనికులు పల్లా సత్యనారాయణ తదితరులంతా కలిసి స్వీట్లు పంచారు. పప్పలకు స్వీట్లు తినిపించారు. సుందరపు విజయకుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు పిఠాపురంలో పవన్ కల్యాణ్ భారీ విజయం సాధించడంతో కూటమి శ్రేణులు నృత్యాలు చేశాయి. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కానుండడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. పార్టీ శ్రేణులంతా ఇళ్ల వద్ద టీవీలకు అతుక్కుపోవడంతో పట్టణ రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. ప్రధాన జంక్షన్‌లన్నీ జన సంచారం లేక వెలవెలబోయాయి.

పాయకరావుపేట రూరల్‌లో.. రాష్ట్రంలో, నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో గ్రామాలలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గోపాలపట్నం, పెదరాంభద్రపురం, సత్యవరం, మంగవరం, గుంటపల్లి, శ్రీరాంపురం, మాసాహెబ్‌పేట, కుమారపురం, పాల్తేరు, నామవరం, సీతారాంపురం, తదితర గ్రామాలలో కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం చరిత్రలో టీడీపీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత 43 వేలు పైగా మెజారిటీ సాధించి, చరిత్ర సృష్టించారని నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో ప్రజలు విసుగుపోయారన్నారు. ఎమ్మెల్యే వంగలపూడి అనిత సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు కంకిపాటి వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీనువాసరావు, గణపర్తి రాజబాబు, కె.సతీష్‌రాజు, గోపీరాజు, శింగంశెట్టి నాగేశ్వరరావు, వంకా రమణ, గారా కృష్ణప్రసాద్ అన్నారు.

ఎస్.రాయవరంలో.. పాయకరావుపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో మండలంలోని అన్ని గ్రామాల్లోని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. టీడీపీ సీనియర్ నేత కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కేకులు కట్ చేసి, మిఠాయిలు తినిపించుకొని వేడుకలు చేసుకుంటున్నారు. ఎన్‌డీఏ కూటమి భారీ విజయం సాధించడంపై బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాకలపాటి రవిరాజు హర్షం వ్యక్తం చేశారు.

రాంబిల్లిలో.. జనసేన ఎలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ విజయం సాధించడంతో మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం వద్ద కూటమి శ్రేణులు స్వీట్లు తినిపించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన పార్టీల మండల పార్టీ అధ్యక్షులు వి.దిన్‌బాబు, పి.నూకన్నదొర మాట్లాడుతూ రాంబిల్లి మండలంలో వైసీపీపై కూటమి 8,612 ఓట్లు మెజారిటీ సాధించిందన్నారు. జగన్‌రెడ్డి పాలనపై విసుగు చెందిన ప్రజలు ఈ ఎన్నికల్లో తేరుకోలేని విధంగా వైసీపీకి గట్టి గుణపాఠం చెప్పారన్నారు. కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రతి ఓటరుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుమ్మపాలలో.. రాష్ట్రంలో కూటమి విజయం సాధించడంతో పాటు నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడంతో టీడీపీ కార్యాలయంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య నాయకులంతా కేకు కట్ చేసి ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కిందంటూ ఆనందడోలికల్లో మునిగి తేలాడారు. నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, కర్రి బాబి, పచ్చికూర రాము, సబ్బవరపు గణేష్ తదితరులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలన్న లక్ష్యంతో పార్టీ శ్రేణులంతా శ్రమించామని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రం అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. తమ్మపాల గ్రామంలో కూటమి నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకుడు కర్రి వెంకట సన్యాసినాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరవాడలో.. రాష్ట్రంలో కూటమి విజయం సాధించడం పట్ల మండల వ్యాప్తంగా మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. పరవాడ సంతబయలు వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు పైలా సన్యాసిరావు కేకు కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. మాడుగులలో బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తిలో పంచకర్ల రమేష్‌బాబు, అనకాపల్లి ఎంపీగా సీఎం రమేశ్ అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కూటమి శ్రేణులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పైలా చిన అక్కునాయుడు, పైలా బుజ్జి, గండి నమోబాబు, పైలా అప్పలనాయుడు, పైలా కృష్ణ, తేలు చలపతిరావు, పైలా సీతారాం, గండి మహేష్, వర్రి చంద్రశేఖర్, చుక్క మురళీ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో.. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేసిన వంగలపూడి అనిత భారీ మెజారిటీతో విజయం సాధించడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని తాకాయి. పాయకరావుపేటలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి శ్రేణులు స్వీట్లు పంచారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన వంగలపూడి అనితకు జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి పాకలపాటి రవిరాజు తదితరులు అభినందనలు తెలిపారు.


అనకాపల్లి టీడీపీ కార్యాలయంలో సంబరాలు చేస్తున్న పార్టీ శ్రేణులు


రాంబిల్లిలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న నేతలు

బండారు ఇంటి వద్ద విజయోత్సవ సందడి


వెన్నెలపాలెంలో తన నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి విక్టరీ చూపిస్తున్న బండారు సత్యనారాయణమూర్తి

పరవాడ, జూన్ 4 : మాడుగుల నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా బండారు సత్యనారాయణమూర్తి విజయం సాధించడంతో స్వగ్రామమైన వెన్నెలపాలెంలోని తన నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల్లో ప్రజలు కూటమికి పట్టం కట్టడం పట్ల బండారు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి విక్టరీ సింబల్ చూపిస్తూ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల నలుమూలల నుంచి ప్రజలు అక్కడకు చేరుకుని బండారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు, పీవీజీ కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, టీడీపీ మండల నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు, కూండ్రపు శ్రీరామ్మూర్తి, పైలా చినఅక్కునాయుడు, పైలా రథాల సన్యాసిరావు, ఇందల కొండలరావు, గొర్లి శ్రీనివాసరావు, కేఆర్‌కే రాజు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం బండారు ఉక్కు టౌన్‌షిప్‌లో గల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి మాడుగులకు బయలుదేరి వెళ్లారు.

మూతపడ్డ దుకాణాలు

అనకాపల్లి టౌన్, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన మంగళవారం పట్టణం నిర్మానుష్యంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే జంక్షన్ల సైతం జనసందడి లేక బోసిపోయాయి. ఎన్నికల ఫలితాలపై ఉన్న ఆసక్తితో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను చాలా వరకు మూసివేశారు. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం వచ్చే ప్రజలు కూడా రాకపోవడంతో రహదారులు జనసందడి కళ తప్పింది. నెహ్రూచౌక్, ఎన్టీఆర్ జంక్షన్, చిననాలుగురోడ్ల జంక్షన్, వన్ వే జంక్షన్‌ల్లోని దుకాణాలు దాదాపుగా మూతపడ్డాయి. సాయంత్రం ఐదు గంటల వరకు పట్టణంలో ఇదే పరిస్థితి కొనసాగింది.

వైసీపీ సిట్టింగ్‌ల పరాజయం

... 1వ పేజీ తరువాయి

చిత్తుగా ఓటమి పాలయ్యారు. దక్షిణ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ (గత టీడీపీ తరఫున పోటీ చేసిన తరువాత వైసీపీ పంచన చేరారు)పై 64,594 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఉత్తర నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు 60,295 ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి కేకే రాజుపై విజయం సాధించారు. పశ్చిమ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌పై విజయం సాధించారు. పెందుర్తి నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తన ప్రత్యర్థి, జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు చేతిలో ఓటమి పాలయ్యారు. పాయకరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే (గత ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా రాజాం నుంచి గెలుపొందారు) కంబాల జోగులు...టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. చోడవరంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్‌రాజు చేతిలో ఓటమిపాలయ్యారు. మాడుగుల నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనూరాధ...టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి చేతిలో ఓటమిపాలయ్యారు. నర్సీపట్నం నుంచి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్...తన సమీప ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతితో పరాజయం పాలయ్యారు. ఎలమంచిలిలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కన్నబాబురాజు...కూటమి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ చేతిలో ఓడిపోయారు. అలాగే మంత్రి, మాడుగుల సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్ చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు.

వైసీపీ నేతల్లో నిస్తేజం


ఎలమంచిలిలో కన్నబాబు క్యాంపు కార్యాలయం

ఎలమంచిలి, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీల ప్రభంజనంతో వైసీపీ నేతలు నిరాశ చెందారు. ఊహించని రీతిలో మంత్రులు, ప్రముఖులు పరాజయం పాలవ్వడంతో సీనియర్ నాయకులు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలమంచిలి ఎమ్మెల్యేతో పాటు పార్లమెంటు స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకుంటామని ముందు నుంచి వైసీపీ నేతలు ప్రకటించారు. అసెంబ్లీ అభ్యర్థి కన్నబాబు రాజు పోల్ మేనేజ్‌మెంటులో దిట్ట కావడంతో తమ గెలుపు ఖాయమనే అభిప్రాయాన్ని ఆ పార్టీ నేతలు వ్యక్తం చేసేవారు. తనకు 10 వేలకు మించి మెజారిటీ వస్తుందని కన్నబాబు సైతం ధీమా వ్యక్తం చేసేవారు. దీంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం వ్యక్తమయ్యేది. మంగళవారం కౌంటింగ్ కేంద్రం నుంచి కన్నబాబు రాజు మధ్యలోనే వెళ్లిపోవడం మరింత నిరాశ చెందారు.

పాయకరావుపేటలో.. నిన్న మొన్నటి వరకు వంద శాతం రాష్ట్రంలో అధికారం మాదే అంటూ విస్తృత ప్రచారం చేసిన వైసీపీ నాయకులు మంగళవారం జరిగిన కౌంటింగ్ అనంతరం ఎక్కడా కానరాలేదు. పట్టణంతో పాటు గ్రామాల్లో వైసీపీ ఏ చిన్న కార్యక్రమం చేసినా హడావుడి చేసే ఆ పార్టీ శ్రేణులు మంగళవారం కౌంటింగ్ జరుగుతుండగా పట్టణంలో ఒక్క వైసీపీ జెండా కనిపించలేదు.

జయహో.. టీడీపీ

▸ నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో టీడీపీకి పట్టం కట్టిన ఓటర్లు ▸ తిరుగులేని విజయాన్ని అందించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ ▸ ఊరూరా సంబరాలు



అనకాపల్లి కౌంటింగ్ కేంద్రం వద్ద విక్టరీ సింబల్‌ను చూపుతున్న అయ్యన్నపాత్రుడు

రాజుకు దక్కిన చోడ'వరం'

▸ అత్యధిక మెజారిటీతో రికార్డు సృష్టించిన సైకిల్ ▸ ప్రతి రౌండ్‌లోనూ కొనసాగిన ఆధిక్యం
▸ అంచనాలు దాటిపోయి ఫలితం ▸ నియోజకవర్గ చరిత్రలో సరికొత్త రికార్డు

చోడవరం, జూన్ 4 : నియోజకవర్గ చరిత్రలో టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. గత 2019 ఎన్నికల వరకు నియోజకవర్గంలో అత్యధికంగా 19,085 మెజారిటీ మాజీ ఎమ్మెల్యే గూనూరు ఎర్రునాయుడు (మిలట్రీనాయుడు)పేరిట ఉండేది. 1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గూనూరు ఎర్రునాయుడు అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బలిరెడ్డి సత్యారావుపై 19,035 ఓట్లతో గెలుపొందారు. 2019 ఎన్నికల వరకూ అదే మెజారిటీగా ఉండేది. ఆ మెజారిటీ రికార్డు గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ 27,246 ఓట్ల మెజారిటీతో బ్రేక్ చేశారు. ఇదే అత్యధిక మెజారిటీ అనుకుంటే, ఆ మెజారిటీని కూడా బ్రేక్ చేసిన రాజు, 42వేల ఓట్ల పైచిలుకు భారీ మెజారిటీతో సరికొత్త రికార్డును సృష్టించడం విశేషం. ఈ ఎన్నికల్లో విజయంతో కేఎస్ఎన్ఎస్ రాజు ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆదినుంచీ టీడీపీ అభ్యర్థి రాజు ఆధిక్యం స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపించింది. పోస్టల్ బ్యాలెట్‌లతో మొదలైన ఆధిక్యం రౌండ్ రౌండ్‌కు పెరుగుతూ పోయింది. 18 రౌండ్లలో నిర్వహించిన ఎన్నికల కౌంటింగ్‌లో ఆదినుంచీ టీడీపీ ఆధిక్యత కొనసాగింది. రోలుగుంట మండలంలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి టీడీపీ ఆధిక్యం 6వేల ఓట్ల పైచిలుకు రాగా, రావికమతం మండలానికి వచ్చేసరికి ఆ ఆధిక్యం ఏకంగా 12వేలను దాటిపోయింది. రావికమతం మండలంతో పాటు, బుచ్చెయ్యపేట మండలంలో కొనసాగిన టీడీపీ హవాతో రాజు మెజారిటీ 25వేలు దాటిపోయింది. చివరకు చోడవరం మండలానికి వచ్చేసరికి ఆ మెజారిటీ 42వేలు దాటిపోవడంతో పాటు, నియోజకవర్గ చరిత్రలో కొత్త రికార్డు నమోదైంది. మొత్తం మీద నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో టీడీపీకి స్పష్టమైన ఆధిక్యం లభించడంతో రాజుకు ఎదురులేకుండా పోయింది. వాస్తవానికి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయంపై ఆదినుంచీ నేతలు ధీమాగా ఉన్నప్పటికీ, మెజారిటీ ఈ స్థాయిలో వస్తుందనేది ఏ ఒక్కరూ ఊహించలేకపోయారనే చెప్పాలి. నేతల అంచనాలను కూడా దాటి రికార్డు స్థాయిలో మెజారిటీ లభించడంతో కూటమి నాయకులు ఆనందానికి అవధులు లేవు.

కార్యకర్తల కేరింతలు

రాష్ట్రంలో టీడీపీ కూటమి జయకేతనం ఎగురవేయడంతో పట్టణంలో కార్యకర్తల సంబరాలు మిన్నంటాయి. నియోజకవర్గ చరిత్రలోనే టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు ఘన విజయం సాధించడంతో కూటమి నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. పోలీసుల ఆంక్షలను కూడా లెక్క చేయకుండా రోడ్లపైకి వచ్చి సందడి చేశారు. స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయంలో ఉన్న టీడీపీ అభ్యర్థి రాజుకు విజయం సాధించిన శుభవార్త చేరవేసిన టీడీపీ నాయకులు ఆయనను ఆలయం నుంచి హర్షధ్వానాల మధ్య ఊరేగింపుగా పార్టీ కార్యాలయానికి తోడ్కొని వచ్చారు. టీడీపీ విజయంతో పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన నాయకులు అభిమానులు పార్టీ కార్యాలయానికి చేరుకుని రాజుకు అభినందనలు తెలిపారు.



విజయం సాధించిన అనంతరం చోడవరంలో ఊరేగింపుగా వస్తున్న టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు

రోజంతా శివుని సన్నిధిలోనే రాజు

ప్రతి ఎన్నికల కౌంటింగ్ మాదిరిగానే ఈసారి కూడా టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ ఎస్ రాజు స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయంలోనే మంగళవారం ఉదయం నుంచీ ఉండిపోయారు. ప్రతి ఎన్నికల అనంతరం ఆంజనేయస్వామి మాల ధరించిన తరువాత ఫలితాలు వెల్లడిరోజున చివరి వరకూ ఫలితం ఖరారైన మీదట ఆలయం నుంచి రాజు అడుగుబయటకు పెట్టడం ఆనవాయితీ. మంగళవారం ఉదయం గౌరీశ్వరాలయంలో పూజలు చేసిన అనంతరం రాజు ఆలయంలోనే ఉండిపోయారు. ఒక పక్క పార్టీ విజయంతో పాటు, చోడవరంలో కూడా ఘన విజయం సాధించడంతో కార్యకర్తలు భారీగా ఆలయానికి తరలిరావడంతో ఆలయపరిసరాలు కార్యకర్తల ఆనందోత్సాహాలతో నిండిపోయింది. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, లీగల్‌సెల్ రాష్ట్ర నాయకులు గూనూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్నకు అఖండ విజయం

▸ సమీప వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేశ్ పై 24,676 ఓట్ల మెజార్టీ

నర్సీపట్నం, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు భారీ విజయాన్ని అందుకున్నారు. సమీప వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేశ్‌పై 24,676 ఓట్లు మెజారిటీ సాధించారు. గొలుగొండ, నాతవరం, నర్సీపట్నం, మాకవరపాలెం మండలాల్లోని 262 పోలింగ్ కేంద్రాలలో 19 రౌండ్లలో జరిగిన ఓట్లు లెక్కింపులో వైసీపీ అభ్యర్థి పెట్ల గణేశ్ ఏ దశలోను టీడీపీ హవాను అడ్డుకోలేక పోయారు. కౌటింగ్ మొదలైన దగ్గర నుంచి ప్రతి రౌండ్‌లో ఆధిక్యత కనబరిచారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచి పోలింగ్ రోజు వరకు 68 ఏళ్ల వయస్సులో మండు వేసవినిసైతం లెక్క చేయకుండా నిర్విరామంగా ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. మునిసిపాలిటీలో నిర్వహించిన 'వస్తున్నా మీ కోసం' పాదయాత్రకు మంచి స్పందన వచ్చింది. అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, ఆయన పెద్ద కుమారుడు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, చిన్న కుమారుడు, 25వ వార్డు కౌన్సిలర్ రాజేశ్, ఇద్దరు కోడళ్లు ఎన్నికల శంఖారావం ప్రచారంలో పాల్గొని పార్టీ కోసం కష్ట పడ్డారు. బలిఘట్టంలో నిర్వహించిన మేలుకో మహిళ, యువ శక్తి సభలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.

రౌండ్ల వారీగా ఫలితాలు ఇలా...

మొదటి రౌండ్‌లో టీడీపీకి 5,230, వైసీపీకి 3,220 పడ్డాయి. 2వ రౌండ్‌లో టీడీపీకి 4,651, వైసీపీకి 4,073 ఓట్లు పోలయ్యాయి. 3వ రౌండ్‌లో టీడీపీకి 4,618, వైసీపికి 4,296, 4వ రౌండ్ టీడీపీకి 5,024, వైసీపీకి 4,119, 5వ రౌండ్‌లో టీడీపీకి 4,761, వైసీపీకి 4,573, 6వ రౌండ్‌లో టీడీపీకి 4,871, వైసీపీకి 3,725, 7వ రౌండ్‌లో టీడీపీకి 5,294, వైసీపికి 4,484 ఓట్లు పోలింగ్ జరిగింది. 8వ రౌండ్‌లో టీడీపీకి 5,111, వైసీపీకి 4,173, 9వ రౌండ్‌లో టీడీపీకి 5,099, వైసీపీకి 4,196, 10వ రౌండ్‌లో టీడీపీకి 5,546, వైసీపీకి 3,876 పోల్ అయ్యాయి. 11వ రౌండ్‌లో టీడీపీకి 5,019, వైసీపీకి 3,571 ఓట్లు, 12వ రౌండ్‌లో టీడీపీకి 6,619, వైసీపీకి 3467, 13వ రౌండ్‌లో టీడీపీకి 6,473, వైసీపీకి 3640, 14వ రౌండ్‌లో టీడీపీకి 5400, వైసీపీకి 3741 ఓట్లు పడ్డాయి. 15వ రౌండ్‌లో టీడీపీకి 5,226, వైసీపీకి 4130, 16వ రౌండ్‌లో టీడీపీకి 4,723, వైసీపీకి 3,504, 17వ రౌండ్‌లో టీడీపీకి 5,083, వైసీపీకి 4,363, 18వ రౌండ్‌లో టీడీపీకి 5,802, వైసీపీకి 4,327, 19వ రౌండ్‌లో టీడీపీకి 3411, వైసీపీకి 2,623 ఓట్లు పోలింగ్ జరిగింది.

బోసిపోయిన రహదారులు

▸ ఎన్నికల ఫలితాల కోసం టీవీలకు అతుక్కుపోయిన జనం
▸ నర్సీపట్నం మెయిన్ రోడ్డు నిర్మానుష్యం
▸ ప్రయాణికులు లేక వెలవెలబోయిన బస్టాండ్



నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ కాంప్లెక్స్ మెయిన్ రోడ్డు బోసిపోయిన దృశ్యం

నర్సీపట్నం, జూన్ 4 : ఎన్నికల ఫలితాల కోసం ప్రజలు టీవీలకు అతుక్కు పోవడంతో మంగళవారం రహదారులు బోసిపోయాయి. ముఖ్యంగా పట్టణాల్లో ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా మారాయి. నర్సీపట్నంలో కౌంటింగ్ సందర్భంగా వ్యాపారులు దుకాణాలు కట్టేసి ఇళ్లకు పరిమితమయ్యారు. రోడ్లపై జనం లేక వెలవెల బోయాయి. ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో ప్రయాణికులు కరువయ్యారు. నిత్యం రద్దీగా ఉండే విశాఖపట్నం నాన్ స్టాప్ కౌంటర్ ఖాళీగా కనిపించి. విశాఖపట్నం రూట్‌లో కొన్ని బస్సులు ఆపేశారు. మిగిలిన రూట్లలో ఒకరిద్దరు ప్రయాణికులతో బస్సులు తిప్పారు. సినిమా థియేటర్ల పరిస్థితి కూడా అదే మాదిరిగా ఉంది. బంగార్రాజు థియేటర్ మార్నింగ్ షో క్లాసు 5, నేల 7 టిక్కెట్లు విక్రయించారు. మేట్నీ షోకి వచ్చే సరికి కొద్దిగా ఫర్వాలేదు అనిపించే విధంగా క్లాసు 31, నేల 21 టిక్కెట్లు విక్రయించారు. రాజు థియేటర్‌లో మార్నింగ్ షో 13 క్లాసు, రెండు నేల టిక్కెట్లు విక్రయించారు. మ్యాట్నీ షోకి క్లాసు 14, నేల 23 టిక్కెట్లు అమ్మారు. వీవీఆర్ కాంప్లెక్స్‌లో కూడా ప్రేక్షకులు అంతంత మాత్రంగా ఉన్నారు.

వైసీపీ సిట్టింగ్‌ల పరాజయం

... 1వ పేజీ తరువాయి

చిత్తుగా ఓటమి పాలయ్యారు. దక్షిణ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ (గత టీడీపీ తరపున పోటీ చేసిన తరువాత వైసీపీ పంచన చేరారు)పై 64,594 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఉత్తర నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు 60,295 ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి కేకే రాజుపై విజయం సాధించారు. పశ్చిమ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌పై విజయం సాధించారు. పెందుర్తి నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తన ప్రత్యర్థి, జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు చేతిలో ఓటమి పాలయ్యారు. పాయకరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే (గత ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా రాజాం నుంచి గెలుపొందారు) కంబాల జోగులు...టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. చోడవరంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్‌రాజు చేతిలో ఓటమిపాలయ్యారు. మాడుగుల నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనూరాధ...టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి చేతిలో ఓటమిపాలయ్యారు. నర్సీపట్నం నుంచి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్...తన సమీప ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతితో పరాజయం పాలయ్యారు. ఎలమంచిలిలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కన్నబాబురాజు...కూటమి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ చేతిలో ఓడిపోయారు. అలాగే మంత్రి, మాడుగుల సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్ చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు.

మాడుగుల కోటపై ఎగిరిన టీడీపీ జెండా

▸ డిప్యూటీ సీఎం 'బూడి' కుమార్తె అనురాధపై 'బండారు' ఘన విజయం
▸ 27,074 ఓట్ల భారీ మెజారిటీతో పట్టం కట్టిన ఓటర్లు



పరవాడలోని వెన్నెలపాలెంలో తన నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి విక్టరీ చూపిస్తున్న బండారు

మాడుగుల, జూన్ 4 : తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి పెట్టని కోటగా మారిన మాడుగులలో మరోసారి టీడీపీ జయకేతనం ఎగరవేసింది. తీవ్రమైన టిక్కెట్ పోటీని ఎదుర్కొని చివరి నిమిషంలో సీటు దక్కించుకుని బరిలో నిలబడిన బండారు సత్యనారాయణ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కుమార్తె అనురాధను ఏకంగా 27,074 ఓట్ల మెజారిటీతో ఓడించడం విశేషం. నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు ఆరంభం నుంచి కూడా టీడీపీ ఆధిక్యం కొనసాగింది. ఊహించినట్టుగానే మాడుగుల మండలంలో టీడీపీకి అనుకూలంగా గ్రామాలు నిలబడడంతో, వైసీపీని గట్టిగా ఎదుర్కొని టీడీపీ మెజారిటీ దిశగా అడుగులు వేసింది. డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు సొంత మండలం దేవరాపల్లి సహా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో టీడీపీ ఆధిక్యత కొనసాగడం విశేషం. నియోజకవర్గ చరిత్రలో బండారు సత్యనారాయణ మూడవ అత్యధిక మెజారిటీ సాధించడం గమనార్హం. 1985లో అప్పటి మాజీ మంత్రి, టీడీపీ నేత రెడ్డి సత్యనారాయణ నాటి కాంగ్రెస్ అభ్యర్థి కురచా రామునాయుడుపై 28,421 ఓట్ల మెజారిటీ అత్యధికంగా ఉంది. ఆ తరువాత రెడ్డి సత్యనారాయణ 1994 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కిలపర్తి సూరి అప్పారావుపై 27,091 ఓట్లు మెజార్టీతో గెలిచారు. ఈసారి బండారు సత్యనారాయణ డిప్యూటీ సీఎంబూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనురాధపై 27,074 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అత్యధిక ఓట్ల మెజారిటీ జాబితాలో చేరారు. గత ఎన్నికల్లో డిప్యూటీ సీఎం బూడి ఇక్కడ 16,046 ఓట్లు మెజారిటీ సాధించగా, బండారు సత్యనారాయణ దానిని అధిగమించడం విశేషం. నియోజకవర్గానికి సంబంధించిన నేత కానప్పటికీ, చివరి నిమిషంలో అభ్యర్థిగా బరిలో నిలిచినా ఆయనను నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు సాదరంగా ఆహ్వానించి అండగా నిలిచారు. కూటమి శ్రేణులు రెట్టించిన పట్టుదలతో కసిగా పని చేయడంతో బండారు విజయంపై తలెత్తిన అనుమానాలను పటాపంచలు చేస్తూ, సగర్వంగా మాడుగుల కోటపై టీడీపీ జెండాను ఎగురవేశారు. ఇదిలావుంటే, ఘన విజయం సాధించిన బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావులతో కలిసి మాడుగుల మండలం జగన్నాథపురంలో గల వెంకన్నస్వామిని దర్శించుకున్నారు. అనంతరం కోడూరు మీదుగా మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాడుగులను అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు.



విజయానంతరం మోదకొండమ్మను దర్శించుకుంటున్న బండారు, చిత్రంలో గవిరెడ్డి, పైలా

టీడీపీకి పట్టం కట్టిన పల్లె ఓటర్లు

మాకవరపాలెం, జూన్ 4 : కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. రాచపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకున్నారు. అలాగే భీమబోయినపాలెంలో టీడీపీ కార్యకర్తలు మారిడిమాంబ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంబరాలు చేశారు. తూటిపాల, తామరం, రామన్నపాలెం, చినరాచపల్లి, కొండలఅగ్రహారం తదితర గ్రామాల్లో టీడీపీ శ్రేణులు వేడుకలు జరుపుకున్నారు.

కృష్ణాదేవిపేట : గొలుగొండ మండలంలోని ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో ఓటర్లు టీడీపీకి పట్టంకట్టారు. ఈ గ్రామంలో ఏడు పోలింగ్ బూత్‌ల్లో మొత్తం 6,096ఓట్లు కాగా అందులో 4,644 ఓట్లు పోలైయినాయి. వీటిలో టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడికి 2,994 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ఉమాశంకర్‌గణేష్‌కు 1,452 ఓట్లు వచ్చాయి.

నర్సీపట్నం అర్బన్ : నర్సీపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి అయ్యన్నపాత్రుడు అత్యధిక మెజారిటీతో గెలిపొందడంతో నాయకులు, కార్యకర్తలు, నర్సీపట్నం జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ అయ్యన్న నివాసానికి చేరుకుని అయ్యన్న సతీమణి పద్మావతిని కలిసి అభినందనలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు ధర్మసాగరంలో బోయాలమ్మ అమ్మవాని దర్శించుకున్నారు.

నాతవరం : టీడీపీ విజయం సాధించడంతో నాతవరంతో పాటు పలు గ్రామాలలో టీడీపీ శ్రేణులు స్వీట్‌లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. నాతవరంలో గత రెండు సార్వత్రిక ఎన్నికలలోనూ వైసీపీకే మెజార్టీ రావడం, గత రెండు పంచాయతీ ఎన్నికలలోనూ 14 వార్డుల్లోనూ వైసీపీ మద్దతుదారులే గెలవడం జరిగింది. ఈ సార్వత్రిక ఎన్నికలలో ఇక్కడ టీడీపీకి 561 ఓట్లు మెజరీటి రావడంతో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. నాతవరంలో ఒక్క బూత్‌లో తప్పిస్తే అన్ని బూత్‌లలో టీడీపీకి మెజరీటి వచ్చింది.

రోలుగుంట : మండలంలోని ప్రజలు కూటమికే మద్దతు ప్రకటించి పట్టం కట్టారు. 43 పోలింగ్ బూత్‌ల్లో 37,698 మంది ఓటర్లు ఉండగా, 33135 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 87 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. కాగా మంగళవారం విడుదలైన ఫలితాల్లో 43 పోలింగ్ బూత్‌ల్లో కూటమి ప్రభుత్వానికే ఆధిక్యం కనిపించింది. మండల వ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి 6652 ఓటర్ల మెజార్టీని అందించారు. రోలుగుంట నుంచి 1000కి పైగా మెజార్టీ, అలాగే కొమరవోలు నుంచి 850 మెజార్టీని కూటమికి అందించారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

రావికమతం : సార్వత్రిక ఎన్నికల ఫలితాలను పల్లె వాసులు ఆసక్తిగా టీవీల్లో తిలికించారు. వీరితో పటు రెండు ప్రధాన పార్టీల నాయకులు, అభిమానులు ఉదయం 8గంటల నుంచే టీవీలకు అతుక్కుపోయారు. ఫలితాలు వెలువడుతున్నంత సేపూ కూటమి నాయకులు, కార్యకర్తల ఆనందానికి అవధులు లేవు. మండలంలోని 61 పోలింగ్ బూత్‌ల పరిధిలో 55649 ఓటర్లుండగా 47,532 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తం 85శాతం పోలింగ్ అయింది. కాగామంగళవారం విడుదలైన ఫలితాల్లో ఇంచు మించుగా అన్ని పోలింగ్ బూత్‌లోనూ కూటిమి అభ్యర్థికే ఈ మండలంలో ఆధిక్యం కనిపించింది మండల కేంద్రంలో టీడీపీకి 450 ఓట్లు మోజార్టీ రాగా, మేజరు పంచాయతీ కొత్తకోటలో టీడీపీకి 1260, మేడివాడలో 981 ఓట్లు మోజార్టీ ఇచ్చారు. టి.అర్జాపురంలో కూటమికి 630 ఓట్లు మోజార్టీ లభించింది.

కె.కోటపాడు : కూటమి భారీ విజయం సాధించడంతో మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ డోకల నరసింహమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి సీఎం రమేష్, మాడుగుల నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా బండారు సత్యనారాయణమూర్తి భారీ మెజార్టీతో గెలవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నర్సీపట్నంలో అయ్యన్న సతీమణి పద్మావతికి శుభాకాంక్షలు చెపుతున్న జడ్పీటీసీ సభ్యులురాలు రమణమ్మ తదితరులు

బుచ్చెయ్యపేటలో ప్రతి బూత్‌లో...

బుచ్చెయ్యపేట : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి చోడవరం అసెంబ్లీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు బుచ్చెయ్యపేట మండలంలో 9090 ఓట్లు మోజార్టీని సాధించారు. మొత్తం 63 పోలింగ్ కేంద్రాల్లో 60 కేంద్రాల్లో టీడీపీ, 3 కేంద్రాల్లో వైసీపీ అభ్యర్థులు మోజార్టీని సాధించారు. అత్యధికంగా వడ్డాది పంచాయతీలో టీడీపీకి 1208 ఓట్లు మోజార్టీ వచ్చింది. పెదపూడి పంచాయితీ పరిధిలో వైసీపీ 830, టీడీపీకి 996, పీపీ.అగ్రహారంలో వైసీపీ 522, టీడీపీ 689, కరకలో వైసీపీ 235, టీడీపీ 338, తురకలపూడిలో వైసీపీ 456, టీడీపీకి 832, సీతయ్యపేటలో వైసీపీ 257, టీడీపీ 577, చింతపాకలో వైసీపీ 271, టీడీపీ 414, గున్నెంపూడిలో వైసీపీ 529 టీడీపీ 1180, కొండపాలెం వైసీపీ 202 టీడీపీ 368 కెపీ.అగ్రహారం వైసీపీ 316, టీడీపీ 407, కొండెంపూడి వైసీపీ 406, టీడీపీ 258, కోమళ్లపూడి 325, టీడీపీ 544, గంటికొర్లాం వైసీపీ 217, టీడీపీ 340, పొట్టిదొరపాలెం, వైసీపీ 450, టీడీపీ 956, ఎల్.సింగవరం వైసీపీ 182, టీడీపీ 231, పి.భీమవరం వైసీపీ 283, టీడీపీ, 561, ఐతంపూడి వైసీపీ 388, టీడీపీ 352, పెదమదీన వైసీపీ 563, టీడీపీ 887, చినమదీన వైసీపీ 168, టీడీపీ 222, చిట్టియ్యపాలెం వైసీపీ 313, టీడీపీ 454, మల్లాంలో వైసీపీ 776, టీడీపీ 812, ఆర్.భీమవరం వైసీపీ 414, టీడీపీ 782, ఆర్.శివరామపురం వైసీపీ 422, టీడీపీ 533, రాజాం వైసీపీ 1029, టీడీపీ 1177, నీలకంఠాపురం వైసీపీ 241, టీడీపీ 323, తైపురం వైసీపీ 244, టీడీపీ 290, కందిపూడి వైసీపీ 344, టీడీపీ 572, బుచ్చెయ్యపేట వైసీపీ 1153, టీడీపీ 1585, పొలేపల్లి వైసీపీ 243, టీడీపీ 593, దిబ్బిడి వైసీపీ 580, టీడీపీ 1046, చినఅప్పన్నపాలెం వైసీపీ 435, టీడీపీ 461, విజయరామరాజుపేట వైసీపీ 594, టీడీపీ 1337, మంగళాపురం వైసీపీ 499, టీడీపీ 674, లోపూడి వైసీపీ 646, టీడీపీ 1566, వడ్డాది వైసీపీకి 1945 ఓట్లు రాగా 3153 ఓట్లు వచ్చాయి.

చీడికాడ : మాడుగుల నియోజకవర్గంలోని తెలుగుదేశం భారీ విజయంపై మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహించారు. ముఖ్యంగా ఖండివరం, ఎల్‌బీపట్నం గ్రామాల్లో మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, సింగంపల్లి శ్రీరామ్మూర్తి, బీజేపీ సీనియర్ నాయకులు చిరువూరి శివాజీరాజు, ఎల్‌బీ పట్నంలో టీడీపీ నాయకులు బండారు శేషగిరిరావు, కురచా నారాయణమూర్తి, బాలాజీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

'కిలపర్తి' ఇంట సంబరాలు



స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

దేవరాపల్లి, జూన్ 4 : అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో పాటు మాడుగుల నియోజక వర్గం కూటమి అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తి విజయంతో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఇంటి వద్ద కార్యకర్తలు మంగళవారం కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, ఏకోటిపల్లి నాయుడు, చల్లా తాతయ్యలు, దేముడుబాబు, సింహ, బీజేపీ, జనసేన కార్యకర్తలు స్వీట్లు పంచారు.

అల్లూరి సమాధి శిలాఫలకంపై జనన, మరణ తేదీలు మార్పు



కృష్ణాదేవిపేట, జూన్ 4 : గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలో గల స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు సమాధి శిలాఫలకంపై తప్పుగా ఉన్న జనన, మరణ తేదీలను మంగళవారం మార్పులు చేశారు. అల్లూరి యువజన సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఆదేశాల ఆ సంఘ జాతీయ కార్యదర్శి లక్కాకుల బాబ్జి స్వయంగా శిలాఫలకంపై చెక్కి తేదీలను సరిచేశారు. గతంలో శిలాఫలకంపై జననం 5-7-1897, మరణం 12-5-24గా ఉండేవి. ఇవి తప్పుకావడంతో ప్రస్తుతం జననం 4-7-1897, మరణం 7-5-1924 గా మార్పు చేశారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ సమాధిపై ఉన్న తేదీలు తప్పుగా ఉన్నాయని వీటిని మార్చాలని వైసీపీ ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమ శాఖను పలుమార్లు కోరినా పట్టించుకోలేదన్నారు. దీంతో చేసేది లేక మార్పులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శులు శ్యామల వరలక్ష్మి, వరహాలరాజు పాల్గొన్నారు.